




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 11 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 254 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాహుల్ గాంధీతో సీతక్క భేటీ

తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై చర్చ
ఎంపీ ప్రియాంకకు మంత్రి శుభాకాంక్షలు



## తెలంగాణ తల్లి అవతరణం..
# ఓ భావోద్వేగ క్షణం

**హైదరాబాద్, డిసెంబర్ 10(అక్షరం న్యూస్)**

రాష్ట్ర సచివాలయంలో సోమవారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా మంగళవారం ఎమోషనల్ ట్వీట్ చేశారు. " అది భావోద్వేగ క్షణం%ొ% మన తల్లి అవతరణం" అంటూ సీఎం చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.
'భావోద్వేగ క్షణం.. మన తల్లి అవతరణం.. నాలుగు కోట్ల బిడ్డలం.. తీర్చుకున్న రుణం.. తల్లీ తెలంగాణమా.. నిలువెత్తు నీ రూపం.. సదా మాకు స్ఫూర్తిదాయకం".. అని సీఎం రేవంత్ టీ-్వట్ చేశారు. దీనికి నిన్నటి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో తీసిన వీడియోను ఆయన జోడించారు.



## తెలంగాణలో రాష్ట్రపతి
# ఐదురోజుల పర్యటన

### ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఇవాళ సచివాలయంలో సమీక్షించారు.
పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము ఈ నెల 17 నుంచి (21 వరకు) ఐదు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారని%ొ% ఈ మేరకు హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఆయన చేస్తారని సిఎస్ తెలిపారు.రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, తగురీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని సిఎస్ సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



# రిపోర్టర్లపై దాడి చేసిన కలెక్షన్ కింగ్

హైదరాబాద్: మంచు ఫ్యామిలీ వివాదం రచ్చకెక్కింది. మంచు మనోజ్ వర్సెస్ మోహన్ బాబు మధ్య వివాదం తీవ్రస్థాయికి చేరింది. మొన్నటి నుంచి పూటకో ట్విస్ట్ నెలకొంటుంది. మోహన్ బాబు, మనోజ్ ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. గన్ మెన్ కావాలని ఇంటెలిజెన్స్ ఏడీజీని మనోజ్ కలిశారు. ఆ తర్వాత జల్ పల్లిలో గల ఇంటికొచ్చిన మనోజ్.. తన వస్తువులను వాహనంలో తీసుకొని వచ్చారు. మోహన్ బాబు ఇంటికి మనోజ్ రావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అక్కడి నుంచి జల్ పల్లిలో గల ఫామ్ హౌస్ కు మంచు మనోజ్ దంపతులు చేరుకున్నారు. అక్కడికి మోహన్ బాబు, విష్ణు కూడా వచ్చారు. మనోజ్ ను లోపలికి రానీయకుండా వాచ్ మెన్ గేటు మూసివేశారు. అక్కడ వాగ్వివాదం జరిగంది. మనోజ్ పై విష్ణు బౌన్సర్లు దాడి చేశారు. అక్కడికొచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు రిపోర్టర్లపై దాడి చేశారు. మోహన్ బాబు దాడి చేస్తుండగా పోలీసులు అక్కడే ఉన్నారు. అయినప్పటికీ అడ్డుకునే




## మాకు రక్షణ కల్పించండి..
### డీజీని కలిసిన మంచు మనోజ్



## హాస్టల్లో కలుషిత ఆహారం.. 30మంది
# విద్యార్థినులకు అస్వస్థత

**వికారాబాద్, డిసెంబర్ 10(అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇటీవలే నారాయణపేట జిల్లా పరిధిలోని మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విషాహారం తిని తీవ్ర అస్వస్థతకు గురైన విషయం విదితమే.అయితే, ఆ ఘటన మరువక ముందు తాజాగా, వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలోని సాయిపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు హాస్టల్‌లో వండిన ఆహారం తిని 30మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన హాస్టల్ సిబ్బంది హుటాహుటిన విద్యార్థినులను తాండూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లుగా తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# రైతు భరోసాకు నిధుల భరోసా!

భూమి తనఖా పెట్టి రూ.10 వేల కోట్ల అప్పు
రుణం ఇవ్వడానికి ఐసీఐసీఐ బ్యాంకు సిద్ధం
ఆడిటింగ్ పూర్తి చేసి ఆర్‌బీఐని
ఒప్పించే పనిలో టీజీఐఐసీ
ఈ నెలాఖరుకల్లా దక్కనున్న రుణం



# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాసం

## దేశ చరిత్రలోనే మొదటిసారి.. తీర్మానంపై 60 మంది 'ఇండియా' ఎంపీల సంతకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10 :**

ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆయనపై రాజ్యసభలో విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాయి. చైర్మన్‌పై ఇంతటి తీవ్ర చర్యకు ఎంపీలు దిగడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని చెబుతున్నారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆర్‌జేడీ, టీఎంసీ, డీఎంకే, సీపీఐ, సీపీఎం, జేఎంఎం, ఆప్ తదితర పార్టీలకు చెందిన 60 మంది ఎంపీలు దానిపై సంతకాలు చేశారు. కాంగ్రెస్ ఎంపీలు జైరాం రమేశ్, సయ్యద్ నాసిర్ హుస్సేన్ సదరు తీర్మానాన్ని మంగళవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీకి అందజేశారు. అయితే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఇతర పార్టీల పార్లమెంటరీ నేతలు ఈ తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నందున కాంగ్రెస్ అగ్రనేతలు సంతకాలు పెట్టలేదని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు స్పష్టం చేశారు. మరోవైపు.. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మంగళవారం కూడా ఎలాంటి కార్యకలాపాలు జరుగలేదు. ఉభయసభల్లోనూ పెద్దఎత్తున గందరగోళం చెలరేగింది. పారిశ్రామికవేత్త అదానీపై అమెరికాలో చార్జిషీటు, ఆయనతో ప్రధాని మోదీ సంబంధాలపై చర్చకు కాంగ్రెస్ యథాప్రకారం పట్టుబట్టింది. బీజేపీ ఎదురుదాడికి దిగింది. అమెరికా ఇండస్ట్రియలిస్ట్, భారత వ్యతిరేకి జార్జి సొరోస్‌తో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి లింకులున్నాయని.. ఆ పార్టీ దేశద్రోహానికి పాల్పడుతోందని.. ఈ అంశంపై



# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాసం

చర్చించాలని డిమాండ్ చేసింది. పరస్పర ఆరోపణలు, నినాదాలతో ఉభయసభలూ అట్టుడికాయి. దీంతో ఎలాంటి కార్యకలాపాల్లేకుండానే సభలు బుధవారానికి వాయిదాపడ్డాయి. కాగా.. దన్‌ఖడ్ ఎగువ సభలో అధికార కూటమికి అనుకూలంగా అత్యంత పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఆయనపై ఇండియా కూటమి అవిశ్వాసం ప్రతిపాదించిందని 'ఎక్స్'లో తెలిపారు. ధన్‌ఖడ్‌తో పలు అంశాలపై విపక్ష ఎంపీలకు విభేదాలు ఉన్నాయి. తమపై దాడికి అధికార పక్షానికి ఎక్కువ అవకాశాలు ఇస్తున్నారని వారు గుర్రుగా ఉన్నారు. గత ఆగస్టులోనే అవిశ్వాసం పెట్టాలనుకున్నా ఆయనకు మరో అవకాశం ఇవ్వాలని భావించారు. తాజా సమావేశాల్లో సొరోస-సోనియా లింకులపై చర్చకు బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసులను తిరస్కరించిన చైర్మన్.. తిరిగి ఆ అంశాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించేందుకు అనుమతివ్వడంతో కాంగ్రెస్ ఎంపీలు మండిపడ్డారు. దీంతో ఆయనపై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. ఇతర ఇండియా కూటమి ఎంపీలు కూడా మద్దతిచ్చారు. రాజ్యాంగంలోని 67 (బీ), 92, 100వ అధికరణల ప్రకారం.. రాజ్యసభ చైర్మన్‌ను తొలగించాలంటే తొలుత సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి. ఓటింగ్ రోజు హాజరైన సభ్యుల్లో సగం మంది కంటే ఒకరు ఎక్కువగా దానికి అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. అప్పుడే ఆయన్ను తొలగించడం సాధ్యపడుతుంది. రాజ్యసభ చైర్మన్ ఉపరాష్ట్రపతి కూడా కావడంతో లోక్‌సభలోనూ తీర్మానం ఆమోదం పొందాల్సి ఉంటుంది. కాగా..ఈ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానంపై చర్చకు సాంకేతికంగా వీలుపడదని.. 14 రోజుల ముందు తీర్మానానికి నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని.. ఇంకో 8 రోజుల్లో శీతాకాల సమావేశాలు ముగియనున్నాయని రాజ్యసభ సచివాలయం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే రాజ్యసభలో ఎన్‌డీఏకి పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు. 'రాజ్యసభ చైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ చైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు. టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు.

అదానీ-మోదీ సంచులతో నిరసన

కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి ఎంపీలు మంగళవారం పార్లమెంటు ప్రాంగణంలో వినూత్నంగా నల్ల జోలెలు ధరించి నిరసనకు దిగారు. ఆ సంచులకు ఓవైపు అదానీ, మోదీ చిత్రాలు.. ఇంకోవైపు 'అదానీ-మోదీ భాయ్ భాయ్' అన్న నినాదం ముద్రించారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ వాద్రా సహా కాంగ్రెస్, డీఎంకే, జేఎంఎం, వామపక్ష ఎంపీలు మకరద్వారం మెట్ల ముందు నిరసన చేపట్టారు. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు రాహుల్ కాంగ్రెస్ ఎంపీలతో పార్లమెంటు ప్రాంగణంలో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై సమీక్షించారు. పార్లమెంటు సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభల లోపలే గాక వెలుపల కూడా ఇండియా కూటమి నిరసనలు చేపడుతున్న సంగతి తెలిసిందే.

# రైతు భరోసాకు నిధుల భరోసా!

**హైదరాబాద్, డిసెంబర్ 10(అక్షరం న్యూస్)**

రైతు భరోసాకు అవసరమైన నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి భరోసా లభించినట్లు తెలిసింది. సంక్రాంతి నుంచి అమలు చేస్తామని ప్రకటించిన ఈ పథకానికి నిధుల సమీకరణ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. రైతు భరోసాకు దాదాపు రూ.10 వేల కోట్లు అవసరమవుతాయి. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) అధీనంలోని భూమిని తనఖా పెట్టి రూ.10 వేల కోట్ల రుణం తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చినట్లు ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. 9.6 శాతం వార్షిక వడ్డీతో రూ.10 వేల కోట్ల అప్పు ఇవ్వడానికి ఐసీఐసీఐ బ్యాంకు ముందుకొచ్చినట్లు తెలిసింది. ఈ నెలాఖరులోగా రుణం అందవచ్చని, జనవరి నుంచి అమలు చేసే రైతు భరోసా పథకానికి ఆ సొమ్మును వినియోగించే అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కోకాపేట, రాయదర్గంలో టీజీఐఐసీ అధీనంలోని 400 ఎకరాల భూముల్ని తనఖా పెట్టి అప్పు తీసుకోవాలని భావించిన సర్కారు.. ఆ మేరకు భారత రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బీఐ)కు ప్రతిపాదనలు పంపింది. కానీ, వాటిని 'ఆడిటింగ్' కొర్రీతో ఆర్‌బీఐ వెనక్కి పంపింది. ఓవైపు ఈ ఆడిటింగ్‌ను కొలిక్కి తెచ్చే చర్యలు చేపడుతూనే మరోవైపు బ్యాంకుల కన్సార్షియంతో టీజీఐఐసీ సంప్రదింపులు జరిపింది. ఆడిటింగ్‌ను పూర్తి చేసి, ఆర్‌బీఐని ఒప్పించే పనిలో పడింది. దీంతో ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇవ్వడానికి ముందుకొచ్చింది. ఈ నెలాఖరులోగా రూ.10 వేల కోట్ల రుణం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వంలోని కీలక వ్యక్తి ఒకరు చెప్పారు. మరోవైపు ఈ నెలాఖరు నాటికి 7000 మందికిపైగా ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. వారికి చెల్లించే ప్రయోజనాల కోసం రూ.2000 కోట్లకు పైగా నిధులు కావాలి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రూ.10 వేల కోట్ల రుణం తీసుకునేందుకు చర్యలు చేపడుతోంది.

## జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు

**జిల్లా వ్యాప్తంగా (7470) మంది అభ్యర్థులు హాజరు**

**21 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్ డిసెంబర్ 10 (మనం ప్రతినిధి)**

జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలుచేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, అదనపు ఎస్పీ చెన్నయ్య, గ్రూప్ 2,పరీక్షల ఆర్సిఓ డాక్టర్ బలరామ్ నాయక్, సంబధిత అధికారులతో కలిసి గ్రూప్ 2, పరీక్షల నిర్వహణపై ఇన్చార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని,జిల్లా వ్యాప్తంగా (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (7470) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు ఉంటాయని తెలిపారు. నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని,పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు,ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్,కృష్ణవేణి, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి కి రెండు వాటర్ వేముల సురేష్, తహసీల్దర్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జీపీ పోలింగ్ కేంద్రాల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**మహబూబాబాద్, డిసెంబర్.10 (అక్షరం న్యూస్)**

మంగళవారం ఐ.డి.ఓ.సి లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు %-% 2025 ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణ అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 7 వ తేదీన ప్రకటించనైనదని, నాటి నుండి డిసెంబర్, 12 వ తేదీ వరకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఆయా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులకు అబ్జెక్షన్ లు ఇవ్వవచ్చని డిసెంబర్, 13 వ తేదీ న పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యంతరాలు పరిష్కరించి జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది జాబితా డిసెంబర్, 17 వ తేదీన ప్రచురించబడునని, అదేవిధంగా డిసెంబర్, 12 వ తేదీన మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వివిధ రాజకీయ పక్షాల ప్రతినిదులతో సమావేశాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.ఎల్.పి.ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అందరికీ.. అందని ద్రాక్షగా రైతు రుణమాఫీ !!

**-ఇనుగుర్తి లో రుణమాఫీ కాని రైతుల మహా ధర్నా.. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిరసన**

**-వెంటనే రుణమాఫీ చేయాలని భారాస నాయకుల డిమాండ్**

**మహబూబాబాద్, డిసెంబర్.10 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసినప్పటికీ రుణమాఫి కాలేదని ఇనుగుర్తి భారాస గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతులు ఇనుగుర్తి అంబేద్కర్ సెంటర్ లో మహా ధర్నా చేశారు.అనంతరం స్థానిక మండల రెవెన్యూ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు.ఇనుగుర్తి ఐఓబి బ్యాంక్ లో 1800 మంది రైతులు పంట రుణాలు తీసుకునగా అందులో నాలుగు విడతల్లో కలిపి రెండు లక్షలు లోపు ఉన్న 600 మంది రైతులకు మాత్రమే అయినట్టు బ్యాంక్ అధికారులు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రులు రెండు లక్షల రుణం తీసుకున్న వారందరికీ రుణ మాఫీ అయ్యిందనగ ఒక్క ఇనుగుర్తి లోనే దాదాపు 1200 మంది రైతులకు రుణమాఫీ కాలేదని, వీరందరికి తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## యువతకు ఉద్యోగ కల్పనలో మొండి చెయ్యి చూపిన కేంద్రం

**- నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి,**

**- ధరలను తగ్గించి పేద మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



**మహబూబాబాద్, డిసెంబర్.10 (అక్షరం న్యూస్)**

యువతకు ఉద్యోగ కల్పనలో కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పన చూపటంలో విఫ్లమైందని నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న కూడా పట్టింపు లేని విధంగా ఉన్నదని పేద మధ్యతరగతి ప్రజలు ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించలేని ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని, మాటలతో ప్రజలను మోసగిస్తూ మూడోసారి గద్దెనెక్కిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద మధ్యతరగతుల స్థితిగతులు తెలవని ప్రధానమంత్రి పరిపాలించడంలో విఫలమయ్యారని అన్నారు. రోజురోజుకూ దేశంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారని ఆదాని అంబానీ లకే కొమ్ముకాస్తూ దేశ సంపదను సబ్బండ వర్గాల వారికే కట్టబెడుతూ మోడీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజులలో నిత్యవసర వస్తువులను తగ్గిస్తానని మాట ఇచ్చి మరిచిన కేంద్ర ప్రభుత్వ%శీ% రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఆదానిపై కమిటీ వేసి సమగ్ర విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న. గ్రామ కార్యదర్శి తురక రమేష్. మండల నాయకులు బుర్ర సమ్మయ్య. వీరన్న. మల్లమ్మ. వెంకటమ్మ. నాగమణి. పద్మ. తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో భారీగా డ్రగ్స్ పట్టివేత..

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. 600 గ్రాముల డ్రగ్స్ తో ఆర్టీసీ బస్సు లో ప్రయాణిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ స్వాధీనం చేసుకొని.. నిందితుడిని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా.. డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.డ్రగ్స్‌ను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అంతేకాదు రాష్ట్రంలో డ్రగ్స్ మాటే వినపడొద్దని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. అందుకే నిత్యం అప్రమత్తంగా ఉంటూ డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు. అంతేకాదు.. డ్రగ్స్ కట్టడి కోసం ప్రభుత్వం నార్కోటిక్ బ్యూరోని ఏర్పాటు చేసింది. దీనికి డీజీ స్థాయి అధికారులను నియమించింది. పెద్ద ఎత్తున నిధులతో పాటు సిబ్బందిని కేటాయించింది.

## రిపోర్టర్లపై దాడి చేసిన కలెక్షన్ కింగ్

ప్రయత్నం చేయలేదు.మోహన్ బాబు దాడి చేసిన మీడియా ప్రతినిధి ఒక్కరు అయ్యప్ప స్వామి మాలలో ఉన్నారు. దాంతో జల్ పల్లిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరిస్థితి చేయి దాటడంతో.. మోహన్ బాబు, విష్ణు గన్ లను ఉన్నతాధికారులు సీజ్ చేశారు.

**మోహన్ బాబు వాయిస్ మెసేజ్**

మరోవైపు మనోజ్‌కు మోహన్ బాబు వాయిస్ మెసేజ్ ఇచ్చారు. 'మనోజ్ నువ్వు నా బిడ్డవు. నిన్ను ఎలా పెంచానురా నేను. అందరికంటే నిన్నే గారాభంగా పెంచాను. నీకే ఎక్కువ ఖర్చుపెట్టి చదివించా. నువ్వు ఏది అడిగినా ఇచ్చాను. నువ్వు ఈ రోజు చెస్తున్న పని బాగోలేదు. బిడ్డలు గుండేల మీద తంతారంటారే.. అలా తన్నావురా.. మనసు ఆవేదనతో కృంగిపోతుందిరా.. నేను, నీ తల్లి ఏడుస్తున్నాం రా.. నా బిడ్డ నన్ను కొట్టడం ఏంటిరా.. నా బిడ్డ నన్ను తాకలా.. ఇద్దరం ఘర్షణ పడ్డాం.. కొన్ని కారణాల వల్ల.. ప్రతి ఫ్యామిలీలో ఉంటాయిరా ఇవి.. అలాంటి ఫ్యామిలీ లేదంటే .. వారు కాళ్ల కడగొచ్చు.. భారత భాగవత రామాయణాలు చూసావ్ కదరా..మీ అమ్మ ఎంత కుమిలిపోతుందిరా.. అని' మోహన్ బాబు వాయిస్ మెసేజ్ ఇచ్చారు.

మీ అమ్మ ఆస్పత్రిలో ఉంది..

మనోజ్ నీ వల్ల మీ అమ్మ హాస్పిటల్ పాలయింది. మనోజ్ నీకన్ని ఇచ్చా.. నాకు అపఖ్యాతి, అపకీర్తి తీసుకొచ్చావు. ప్రజాస్వామ్యంలో కొన్ని హద్దులు ఉన్నాయి. అవి నీకు తెలుసు అనుకున్నా. ఎంత మంచి నటుడివి నువ్వు. నీ భార్య మాట విని..తాగుడుకి అలవాటు పడ్డావు.. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అనే పరిస్దితి తీసుకువచ్చావు.. కుల, మతం తేడా లేకుండా మనం విద్యను అందిస్తున్నాం.. మన దగ్గర చదువుకొన్న వారు ఎంతో మంది గొప్పవారు అయ్యారురా.. నువ్వు అక్కడే చదువుకున్నావు.. నటుడి అయ్యావు. తాగుడికి అలావాటు పడి, నువ్వు నీ భార్య ఇంట్లో బిహేవ్ చేసే విధానం నీచం.. భగవంతుడు చూస్తున్నాడురా .. ఎవరు తప్పు చేస్తున్నారనేది.. ఎంత అవకాశం ఇచ్చాం.. మాట్లాడుకునెందుకు అందరికీ.. నువ్వు ఎందుకు ఇలా తయారయిపోయావ్.. ఎందుకు ఇంట్లో ఉండే పని వాళ్లని కొడుతున్నావ్.. వారిని కొట్టడం మహా పాపం రా.. నేను దండించటం వేరు.. మోహన్ బాబు.. సినిమా ఇండస్ట్రీలో కొడతాడు తిడతాడనేది ఉండొచ్చెమో.. కానీ ఇంట్లో నువ్వు చిన్న పిల్లలను కొట్టిన దానికి చనిపోయేవాడు.. నువ్వు నీ భార్య మారి బయట ఉండమని చెప్పాను.. ఎన్నో సార్లు తప్పు చేసావ్.. మూడు రోజుల నుంచి వస్తున్న వార్తలు ఎంతో ఆవేదన కలిగించాయి

క్షమాపణ చెప్పాలని డిమాండ్

మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడి చేయడంతో జల్ పల్లి ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మోహన్ బాబు ఇంటికి భారీగా పోలీసులు చేరుకున్నారు. గాయపడ్డ మీడియా ప్రతినిధులకు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడి చేయడంతో జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. మీడియాపై దాడికి నిరసనగా జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. మోహన్ బాబు ఇంటి వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. మోహన్ బాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీతో సీతక్క భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10 :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమావేశమయ్యారు. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీని కలిసి రాష్ట్ర రాజకీయాలు, ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై సీతక్క రాహుల్ గాంధీకి వివరించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే చేసి చూపించామని చెప్పారు. ప్రజాపాలన విజయోత్సవాలు ఎలా జరిగాయి? ప్రజల స్పందన ఎలా ఉంది? వంటి విషయాలను రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. జన గణన కార్యక్రమ వివరాలపైనా ఆరా తీశారు. సీతక్క మంత్రిగా ఉన్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల పనితీరుపై రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. అనంతరం పార్లమెంట్ ఆవరణలోనే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీని సీతక్క కలిశారు. ఇటీవలే ప్రియాంక వయనాడ్ ఎంపీగా గెలిచినందున శుభాకాంక్షలు తెలిపారు.

## మాకు రక్షణ కల్పించండి..

**హైదరాబాద్, డిసెంబర్ 10(అక్షరం న్యూస్)**

మనోజ్ ఇంట్లో హైడ్రామా కొనసాగుతుంది. మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం, పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకోవడం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా, మంచు మనోజ్ తన భార్య మౌనికతో కలిసి తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డిని కలిశారు. తన ఫ్యామిలీలో జరుగుతున్న పరిణామాలను ఆయనకు వివరించారు. తనకు, తన భార్యకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

మరోవైపు, కొడుకు మనోజ్, కోడలు మౌనిక నుంచి తనకు ప్రాణహాని ఉందని మోహన్ బాబు లేఖ ద్వారా రాచకొండ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

## వి భరత్ కుమార్ కు ఘనంగా నివాళులు...

**కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్నిరద్దు పరచి..**

**వెంటనే రెగ్యులర్ చేయాలి డిమాండ్... ఉద్యోగులు**

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)**

నిర్మల్ జిల్లా ఎన్ హెచ్ ఎం విభాగంలో టిబి ఉద్యోగుగా విధులు నిర్వహిస్తున్న వి.భరత్ కుమార్ ఉద్యోగం రెగ్యులరైజేషన్ అవ్వడంలేదని బాధతో అధికారులను అనేకసార్లు వివిధ సంఘాల తరఫున వినతులు అందజేసినప్పటికీ ఏమాత్రం స్పందన రాకపోవడంతో మనస్తాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా తెలంగాణ వైద్య మరియు ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐ ఎన్ టి యు సి యూనియన్ తరపున జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మధ్యాహ్న విరామం సమయంలో

వి భరత్ కుమార్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ

ఎన్ సందీప్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానం ఉద్యోగుల పట్ల శాపంగా మారిందని చాలని జీతాలతో సమాన పనికి సమాన వేతనం అందక ఉద్యోగులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగం రెగ్యులర్ అవ్వకపోవడంతో ఉద్యోగుల్లో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని ప్రభుత్వం ఇకనైనా గుర్తించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు పరచి వెంటనే రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఐక్యంగా ఉండి మన న్యాయమైన సమస్యలు తీర్చుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ , రాజలక్ష్మి, సభ్యులు రామకృష్ణ ఉపేందర్ దేవయ్య విజయ్ కుమారి మహేష్ దినేష్ రమేష్ కవిత ఇందిరా కృష్ణవేణి ఇమామ్ ఇతర ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి అఘాయిత్యాలకు ఎవరు పాల్పడద్దని ఆకాంక్షించారు.



# సిపిఐ(ఎం) తోనే నగర సమస్యలు పరిష్కారం...

**నగర సమస్యలపై దశల వారి ఆందోళనలు..**
**అర్హులైన వారందరికీ ఇండ్లు ,ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి..**
**విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)
ఖమ్మం నగరంలోని సమస్యలు సిపిఐ(ఎం) తోనే పరిష్కారాలు అవుతాయని , ప్రజలను భాగస్వాములను చేసి నగరంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధిలో
సిపిఎం పాత్ర ఎంత ఉందని, చిర్రావూరి లక్ష్మీనరసయ్య దగ్గర నుండి నగరంలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది సిపిఎం మాత్రమేనని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నగరంలోని నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని చెప్పి కేవలం
3500 మందికి మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని, నగరంలో సుమారు 20వేల మంది వరకు అర్హులైన వారు ఉన్నారని, వారికి గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో అర్హులైన నిరుపేద, మధ్యతరగ కుటుంబాలకు ఇండ్లు ,
ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు అందజేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పెన్షన్ 4000 ఇస్తామని హామీలు ఇచ్చిందని ,అది ఎక్కడ అమలు చేయడం లేదని, కనీసం చనిపోయిన వారి స్థానంలో మరొకరికి ఇవ్వడంలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ను పెంచి అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం విద్యా హబ్ గా ఉందని, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, ఇది గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు హామీ ఇచ్చారని, విద్యార్థులు వరంగల్ ,హైదరాబాద్ వెళ్లకుండా విద్యార్థులకు యూనివర్సిటీ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతుందని ,దానికి అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, అదేవిధంగా కొత్త బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో కార్మికులు ఈఎస్ఐ ఆసుపత్రి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఖమ్మం ప్రభుత్వ ప్రధానాస్పత్రిలోని ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి ఆసుపత్రిలోనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. నాగపూర్, అమరావతి అలైన్మెంట్ మార్చాలని, భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ రేట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్ఎస్పి, ప్రభుత్వ భూములు పలు ప్రాంతాల్లో కబ్జాలు గురయ్యాయని, వాటిని ఎవరు కబ్జా చేసిన అలాంటి వారిపై కఠిన చర్య తీసుకొని , ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఖమ్మంలోనే నిత్యం వేలాదిమంది వివిధ పనులపై వస్తుంటారని వారికి ట్రాఫిక్కు ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు దాటాలంటే ఇబ్బందికరంగా మారుతుందని, అధికారులు గమనించి వైరా రోడ్లు 3 ఫుట్వేర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని అన్నారు. వికలాంగుల కాలనీ, ఎల్.బి నగర్ వాసుల ఇబ్బందులను అధికారులు గమనించి
సాగర్ పై బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. అదేవిధంగా కమాన్ బజార్ నుండి గాంధీ చౌక్ వైపు మధ్య గేట్ వద్ద ప్రజలు ఇబ్బందులను గమనించి మంత్రులు ,ఎంపీలు రైల్వే అధికారులతో మాట్లాడి ప్రజల సౌకర్యార్థం ఫుట్వేర్ బ్రిడ్జి ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సారధి నగర్, మామిళ్లగూడెం అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు ఆగకుండా శాశ్వత పరిష్కారం చేయాలని అన్నారు .నగరంలోని వరద ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు .ఖమ్మంలోని పైపులైన్ల కోసం కొన్ని టెలికం సంస్థలు, మిషన్ భగీరథ పైప్ లైన్ ల కోసం తవ్వకాలు జరుపుతూ ఆ గుంతలను పూడ్చకుండా అలాగే వదిలేస్తున్నారని, దానివలన వాహందారులు పాదచారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, వెంటనే గుంతలను పూర్చి సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా నగరంలోని బస్ డిపో , ఎన్ఎస్టీ , ఆర్డీవో కార్యాలయం , రైల్వే స్టేషన్, ఖిల్లా , దానవాయిగూడెం ,గోపాలపురం, పాత సిపిఐ కార్యాలయం రోడ్లను 80 అడుగులుగా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లోని కుక్కలు, కోతులు బెడద తీవ్రంగా ఉందని , నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలోని రైతులు, కార్మికులు సౌకర్యార్థం ఏరియా హాస్పిటల్ , మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా ఐదు రూపాయలు భోజనం క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా నగర శివారు ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఖానాపురం, లకారం చెరువుల అలుగు ప్రాంతాల్లోని కబ్జా గురైన వాటిని తొలగించి నివారణ చర్యలు చేపట్టి సైడ్ వాల్స్ ను నిర్మించాలని కోరారు . నగరంలోని పలు ప్రాంతాల్లో స్మశాన వాటికలు నిర్మించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని 19 గ్రామ పంచాయతీ లలో భవనాలు, సిసి రోడ్లు, వీధిలైట్లు , కోసం నిధులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కోరారు. సమస్యలపై దశల వారీగా ఆందోళన నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఏ జబ్బార్, ఖమ్మం అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్కె నాగులు మీరా, త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సారూ... విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాలు ఎక్కడ..

**ప్రభుత్వం ఇవ్వనంటుంది... కళాశాల వద్దంటుంది..**
**ఫీజు బకాయిలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు..**
**ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా..**
**విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదు...**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిక్షాటన..**










ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ప్రభుత్వం విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని, ప్రభుత్వం మారిన, పాలన మాత్రం అలానే ఉందని,విద్యార్థు పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని అయన పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ..నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు, ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయులు 30%,2022 -23 గాను 20%, 2023 -24 మొత్తం. బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పలుమార్లు నిర్వాదిక బంద్ నిర్వహించిన ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనలేదని అయన విమర్శించారు.ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు.. గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, అన్నారు.మొత్తం 800 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉండడంతో విద్యార్థల తీవ్రఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిజు,రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్యేలు,ఎంపీలు మంత్రులు, ఇళ్లను ముట్టడిస్తామని అయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సహాయ కార్యదర్శులు ఎస్.కె నాగులమేర, శివ నాయక్, షేక్ సుభాని వంశీ మనోజ్ జిల్లా నాయకులు హరికృష్ణ. రాకేష్ ప్రతాప్ గోపి రోహిత్ గోపి సాయి నరేష్ అయ్యప్ప నరేష్ వెంకటేష్ ఉపేందర్ రవి గణేష్. తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ తల్లి విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**కొడకండ్ల,డిసెంబర్10(అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నువ్వు ఒక తెలంగాణ ద్రోహివని, తెలంగాణకు బతుకమ్మ పెద్ద పండుగని,తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మ ని తీసేస్తావ,
బతుకమ్మని తీసేసి మీ కాంగ్రెస్ చేతి గుర్తుని పెడుతావా,తెలంగాణ రాష్ట్రానికి మొదటి వ్యతిరేకివి నువ్వే రేవంత్ రెడ్డి అని,తెలంగాణ ఉద్యమకారుల మీద గన్ తో కాల్పులకు ప్రయత్నం చేసిన వ్యక్తివి నువ్వు కాదా అని,తెలంగాణ రాష్ట్రం కోసం నువ్వు పోరాటం చేసిన ఒక్క సాక్షం ప్రజలకు చూపెట్టాలని,
తెలంగాణ విగ్రహం గురుంచి నీకు ఏం తెలుసని,కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులు కలిసి పెట్టిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం అని,తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చావని,
అయిదు వందలకు గ్యాస్ ఎంత మందికి వస్తుందని,ఉచిత కరెంట్ ఎంత మందికి ఇస్తున్నావని, నాలుగు వేల పెన్షన్ ఇస్తా అన్నావు కదా,తులం బంగారం ఇస్తా అంటివి,మహిళలకు ఇరవై ఐదు వందల రూపాయల సహాయం అన్నావు ఎక్కడ పోయాయి నీ హామీలన్నీ దొంగ మాటలు చెప్పుడు బంద్ చెయ్యి రేవంత్తెలంగాణ ప్రజలు చైతన్య వంతులు అని,అన్నీ గమనిస్తు న్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటాకానికి క్షీరాభిషేకం




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 10:**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్చార్జీ. మాజీ ఎంపిపి వై. కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, కావటి రాజయ్య యాదవ్, బొంగు అయిలయ్య, పరుశరాములు, కొర్ర రాజేందర్ నాయక్, యాదగిరి, మధు, జోగు శ్రీకాంత్, మహేందర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగులు చలికాలంలో జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ.**





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)**
ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ లో మంగళవారం విశ్రాంత పోలీసు అధికారులకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరములో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు చలికాలంలో ఆరోగ్య విషయమై
చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆహారంలో ఉసిరి తప్పక ఉండేలా చూసుకోవాలని జ్యూస్గా గాని, ఎండబెట్టి ఒరుగులుగా చేసుకుని గాని, పచ్చడి ద్వారా గాని చలికాలంలో తప్పక తీసుకోవాలని దీనిలో విటమిన్ సి, ఫాస్ఫరస్, ఐరన్, బీ కాంప్లెక్స్ లతోపాటు ఇతర ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయని సూచించారు. విశ్రాంత పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు లాభాపేక్ష లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పేర్ల హర్ష తేజ ని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చముతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఎస్ వి ప్రతాపరెడ్డి, రిటైర్డ్ ఎస్సైలు ఎస్కె హుస్సేన్, ఇ.కృష్ణమూర్తి, సత్యనారాయణ ఎండి దస్తగీర్, వేణుగోపాలచారి, లాల్ అహ్మద్, రామారావు, హరి సింగ్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని పెంచుతాయి

**కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**



**కొడకండ్ల,డిసెంబర్10(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలో సీఎం కప్పు సందర్భంగా మండల స్థాయి క్రీడలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని,మండల స్థాయి క్రీడలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులకు సూచించారు. కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి, రాష్ట్రస్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారని అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి,క్రీడల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య,జిల్లా కార్యదర్శి ధర్మవరపు బిక్షపతి,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,రామ్ నాయక్,మండల ముఖ్య నాయకులు నెమరుగోమ్ముల వెంగళరావుకొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్,ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న,సీనియర్ నాయకులు మార్గం రవీందర్,అందె ఎల్లయ్య,అందెమల్లేష్,మార్గం వంశీ,గిరగాని కార్తీక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రేస్ కేజియా రాణి,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# పాలాభిషేకం

**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్10/అక్షరంన్యూస్:**
తెలంగాణ రాష్టం ఉద్యమ సమయంలోతెలంగాణరాజసం ఉట్టిపడే లా తెలంగాణ బతుకమ్మకు ప్రతీకగా తెలం గాణ పండుగలకు ప్రతీకగా నాడు ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రేసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళ వారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సదాశివనగర్ మండలవజ్జేపల్లి తాండాలో ని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# విజయపథంలో దూసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం..

**రాష్ట్రానికి రెండు కళ్ళుగా రేవంత్.. భట్టి విక్రమార్కలు..**
**నాడు వైఎస్.. డీఎస్..నేడు రేవంత్.. భట్టి**
**ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం విజయ పథాన దూసుకెళ్తోంది..రేవంత్, భట్టి**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

రాష్ట్రానికి రెండు కళ్ళుగా వ్యవహరిస్తూ..
పాలనపై తిరుగులేని ఆదిపత్యాన్ని కొనసాగించడం చూస్తుంటే దివంగత నేత,
నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. నాటి పిసిసి అధ్యక్షుడు దివంగత నేత, డీఎస్ ల జోడీ కళ్ళ ముందు కనిపిస్తోంది.

రాష్ట్ర సంపదలోని ప్రతి పైసా పేదవాని ఇంటికి చేరాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. తెగువతో నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటనను నాటి హెూంమంత్రి చిదంబరంతో చేయించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది ఏళ్లు అధికారానికి దూరంగా ఉండాల్సి వచ్చింది.

తెలంగాణ సెంటిమెంట్, మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకే అన్న కెసిఆర్ మాయ మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ కు అధికారాన్ని కట్టబెట్టారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేకపోగా.. ఆత్మ అభిమానం కోల్పోవాల్సి వచ్చింది, గడీల పాలన మిగిలింది.
ఆ నలుగురు కుటుంబ సభ్యులే పదవులు పొందారు.. రాష్ట్రంలోని బడాబాబులకు మన సంపదను దోచిపెట్టి కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లకు ఎగబాకింది. తెలంగాణ ప్రజలు భావ స్వేచ్ఛను కోల్పోయారు. ఈ తరుణంలో ఓవైపు పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి భారీ సభలు నిర్వహించుకుంటూ ముందుకు పోతుండగా, మరోవైపు సీఎల్పీ నేతగా కీలక బాధ్యతలో ఉన్న భట్టి విక్రమార్క సుదీర్ఘ పాదయాత్ర చేపట్టారు.మండుటెండలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సబ్బండ వర్గాలను కలిసి వారితో మమేకమై.. మీకు మేము ఉన్నాం.. రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని భరోసా కల్పించారు. ఈ అద్భుత జోడి మాటలు విశ్వసించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అప్పగించారు.

ప్రభుత్వంలోనూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రామలక్ష్మణులు, కృష్ణార్జునల మాదిరిగా సమిష్టి నిర్ణయాలు తీసుకుంటూ కొత్త చరిత్రకు తెరలేపుతున్నారు.

బాధ్యతలు చేపట్టిన మొదటి గంటలోనే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచుకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. మీకు మేమున్నాం అంటూ మొదటి సంతకంలోనే పేదల గుండెల్లో భరోసానింపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. ఆ తర్వాత ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ముందుకు పోతున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించి లక్షలాది గుండెలను తాకారు. కెసిఆర్ హయాంలో సంక్షేమ పథకాలకు పేదలు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే ఏ పార్టీ, కులం, మతం, ప్రాంతం చూడకుండా పేదవాడు అయితే చాలు అంటూ సంక్షేమ పథకాలు వరుస పెట్టి వదులుతుండడంతో బాగా పని చేస్తున్నారని ప్రజా ప్రభుత్వంపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

మిగులు బడ్జెట్తో కెసిఆర్ కు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పుతో ఆయన కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని అప్పగించారు. ఆయన చేసిన అప్పులకే అసలు, వడ్డీ కలిపి ప్రతి సంవత్సరం 64,516 వేల కోట్లు బకాయిల రూపంలో బ్యాంకులకు చెల్లించాల్సి వస్తోంది.

సంక్షేమ పథకాలకు 61,194 వేల కోట్లు సమకూర్చాల్సిన పరిస్థితి. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పటికీ ... ఇప్పట్లో ఎన్నికలు లేనప్పటికీ ఇచ్చిన మాట మేరకు అటు సీఎం, ఇటు ఉపముఖ్యమంత్రి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద రోజుల వ్యవధిలోనే 21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

22,500 కోట్లతో రాష్ట్రంలోని 4.50 లక్షల మంది నిరుపేదలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని నిర్ణయించారు.

చిన్న వర్షానికి హైదరాబాద్ రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. చెరువులు, నాళాలు కబ్జాకు గురి కావడంతో వాటిని ప్రక్షాళన చేసేందుకు మూసి పునర్జీవం ప్రాజెక్టును ప్రభుత్వం భుజాన వేసుకుంది. మురుగు కంపు కొడుతున్న మూసిని ప్రక్షాళన చేసి మంచినీటిని పారించి, పర్యాటకంగా తీర్చిదిద్ది నగరవాసులకు ఆహ్లాదాన్ని తీసుకొచ్చేందుకు హైడ్రాను ఏర్పాటుచేసి ముందుకు పోతున్న ప్రభుత్వానికి జనం జేజేలు పలుకుతున్నారు. నదీ గర్భంలో నిర్మించిన వారిని తరలిస్తాం, వారికి అన్ని రకాల పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం మరోసారి ఇవ్వడంతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. మహిళలను మహాలక్ష్ములు గా చూసుకుంటామని చెప్పడమే కాదు ఆచరణలో చూపిస్తూ ఉండడంతో ప్రతి ఇంట ఇందిరమ్మ ప్రభుత్వం గురించి చర్చ జరుగుతుంది.

ఓవైపు విపక్షాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ మరోవైపు ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క జోడి కి జనం జేజేలు పలుకుతున్నారు. మంత్రులు ఎవరి స్థాయిలో వారు స్వతంత్రంగా రోజుకు 16 గంటలు పని చేస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు. ఏడాదిలో ఏరోజు చూసినా రాష్ట్రం నలుమూలల మంత్రుల పర్యటనలు మనకు కనిపిస్తున్నాయి.

పదేళ్ల తర్వాత వచ్చిన పేదల ప్రభుత్వం పది కాలాలపాటు మనుగడ సాధించాలంటే ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. మీ గ్రామంలో మీరే మంత్రి, ఎమ్మెల్యే, కదా నాయకుడిగా భావించి మూడు రంగుల జెండాను ముందుకు తీసుకువెళ్లాలి.
అధికారంలో లేని పదేళ్లలో మనం పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ చేతికి అంది వచ్చిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులకు చేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తిరుగులేని ఆదిపత్యాన్ని కనబరచాలి. మొదటి ఏడాదిలోనే ఎవరి ఊహకందని పథకాలు ప్రతిగడపకు చేర్చాం. అవినీతి, అక్రమం అనే మాట తలెత్తకుండా ప్రభుత్వం ముందుకు పోతుంది. ప్రజా ప్రభుత్వం పనితీరుతో ప్రతిపక్షాల ఆర్తనాదాలు ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు. వారి ఆశలు ఆవిరి అయిపోతున్నాయి. వారు నమ్ముకున్న వాట్సాప్ యూనివర్సిటీ ఇందిరమ్మ ప్రభుత్వం పనితీరు ముందు బెంబేలెత్తిపోతుంది.

భారీ పథకాలన్నీ మొదటి ఏడాదిలోనే అమలు చేశారు.. రాబోయే రోజుల్లో కొంత ఆర్థిక వెసులుబాటు ఖాయం.. మిగిలిన నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందనంత ఎత్తుకు తీసుకెళ్తాం.. దేశంలోనే తెలంగాణను ముందు వరుసలో నిలబెడతామని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి ఇస్తున్న భరోసా రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు కొండంత ధైర్యాన్ని ఇస్తుండగా.. విపక్షాల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ శుభాకాంక్షలు.

## పామాయిల్ సాగు ప్రోత్సాహానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

**సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి తెలంగాణలో ఏమైనా కొత్త ప్రణాళికలు చేపట్టారా..?**
**పార్లమెంట్ లో కోరిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: పామాయిల్ పంట సాగు ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా.. ఎంపీ మాట్లాడుతూ..ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న తెలంగాణ ప్రాంతంలో.. ప్రత్యేకంగా ఏమైనా కార్యక్రమాలు నిర్వహిస్తుందా..? అని లిఖిత పూర్వకంగా అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయం మంత్రి భగీరథ్ చౌదరి సమాధానమిచ్చారు.
పామాయిల్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ పామ్ (%చీవీజూ-ూా%) అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. 2021-22 నుంచి 2025-26 వరకు..మొత్తం రూ.11,040 కోట్ల వ్యయంతో ప్రణాళికను ఆమోదించినట్లు తెలిపారు.
ఇంకా..సాగు విస్తరణ, ఉత్పత్తి, మార్కెట్ మద్దతు మరియు సాంకేతికత బదిలీ ద్వారా దేశంలో పామాయిల్ సాగును పెంచడానికి %చీవీజూ-ూా% కృషి చేస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి.. ఎంపీ రఘురాం రెడ్డికి వివరించారు. తద్వారా నీటిపారుదల, యాంత్రీకరణకు సహాయం చేస్తున్నట్లు, నూతన సాంకేతికత, రైతు శిక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిని కూడా ఈ పథకం ప్రోత్సహిస్తుందని అన్నారు.
లిప్రణాళికతో ప్రోత్సహిస్తున్నాం..లి
ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ ప్రకారం.. ఆయిల్ ఫామ్ సాగు భూగర్భ జలాల లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేయదని తేలిందని తెలిపారు. అరటి, చెరకు వంటి పంటలతో పోలిస్తే దీనికి తక్కువ నీరు అవసరమని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. బిందు సేద్యం మరియు నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలతో పాటు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ను %చీవీజూ-ూా% కింద ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాల్లో సబ్సిడీ ఇస్తున్నామని, నీటి వినియోగానికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

## ఘనంగా గత తెలంగాణా తల్లి చిత్ర పటాని కి పాలాభిషేకం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు**



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్10/అక్షరంన్యూస్:**
భారతరాష్ట్రసమితి పిలుపు మేరకుఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలం గాణతల్లి ప్రాంగణంలో బీఆర్ఎస్ నాయకు లు తెలంగాణా తల్లి చిత్రపటానికి మంగళ వారం పాలాభిషేకం చేశారుఈసందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి గద్దనెక్కారని ఆరో పించారు రాష్ట్రంలో మార్పు తెస్తామని టీ ఎస్ బదులుగా టీ జి గా అలాగే తెలంగా ణా తల్లి విగ్రహాన్ని మార్చి కొత్త విగ్రహాన్ని తీసుకువచ్చారనిమండిపడ్డారుమార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు గత ప్రభు త్వంలో కవులు కళాకారులు మేధావులతో ఒక కమిటీనిఏర్పాటుచేసివారి ఆధ్వర్యం లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చే శారు కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒంటెద్దుపోకడతోతెలంగాణాతల్లి విగ్రహా న్ని తయారు చేసీయావత్తు తెలంగాణాను అవమాణపరిచారిని అన్నారుఅలాగే నిన్న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశానికి బి ఆ ర్ఎస్ శాసన సభ్యులు ఆదాని సిఎం రేవం త్ రెడ్డి చిత్రాలు ఉన్న టీ షర్టు వేసుకొని అ సంబ్లీ సమావేశాలకు హాజరు కావడానికి వ స్తె వారిని పోలీసులతో అడ్డగించి సమావే శాలకు హాజరు కాకుండా చేశారని ఎద్దేవా చేశారుఅదేపార్లమెంట్ సమావేశాల్లో మా త్రం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం ఆదాని పిఎం మోడీ చిత్రాలు ఉన్న టీ షర్ట్ లు వేసుకొని సమావేశానికి హాజరై తే అక్కడ ఎలాంటి అడ్డంకులు ఆంక్షలు లే కుండా సాదాసీదాగా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు మరి అక్కడ ఒక పద్ధతి ఇక్క డ ఒక పద్ధతి ఎందుకని ప్రశ్నించారు ఎక్క డ అసెంబ్లీ సమావేశానికి బిఆర్ఎస్ శాసన సభ్యులు హాజరై ఆదాని రేవంత్ రెడ్డి రహ స్య ఒప్పందాలు బట్టబయలు చేస్తారో అని కేవలం కుట్రలోభాగంగానే వారిని అడ్డుకొని సమావేశానికి రాకుండా చేశారని ఆరోపిం చారు ఇందులో భాగంగా రాష్ట్ర పార్టీ పిలు పు మేరకు గత తెలంగాణా తల్లి చిత్ర పటా నికిపాలాభిషేకంచేశామనిఆయన అన్నారు ఈకార్యక్రమంలోఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షు డు ఎగుల నర్సింలు మునిసిపల్ సభ్యులు ఎరుకలసాయిలునాయకులునాగం సురేం దర్ అరవింద్ గౌడ్ నాగం రాజయ్య బర్క తుల్ల ఖాన్ మాజీ సర్పంచ్ లురవిగౌడ్ ర ఘువీర్ గౌడ్ సూతారిసాయిలుగంగారెడ్డి జగన్ గౌడ్ వసంతంరవిదయాకర్ నాగ రా జురాము మల్లారెడ్డి తదితరులు పాల్గొ న్నారు



## బదిలీపైవెళ్లినఉపాధ్యాయులకు సన్మానం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 10/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మీసన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో 11 సంవత్సరాలుగా తమ సేవలను అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీ ర్చిదిద్దినఉపాధ్యాయురాలుఎన్ హరితఎం నాగరాణిఇటీవలజరిగిన సాధారణ బదిలీ లలో భాగంగా ఇతర పాఠశాలలకు బదిలీ అయిన సందర్భముగా స్థానిక పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు గులాం షాకీర్ వారిని ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా బ దిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు హరితనా గరాణి మాట్లాడుతూఉపాధ్యాయులకు బ దిలీలు సహజమనివెళ్లినచోటకూడా కష్ట ప డి పనిచేస్తామన్నారు ఈ విధంగాతనఅను భూతులనుజ్ఞాపకాలనునెమరేసుకున్నారు అనంతరంతాజామాజీసర్పంచ్ రాజ్యలక్ష్మి సాయిలు పిఎసిఎస్ చైర్మన్ ఏగుల నర్సిం లు పిఎసిఎస్ డైరెక్టర్ నాగంగోపికృష్ణ అమ్మ ఆదర్శ కమిటీఅధ్యక్షురాలు నర్సవ్వ గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజుపూర్వ విద్యా ర్థులువారిని ఘనంగా సన్మానించారుఈ కా ర్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు ఇష్ర త్ స్వాతిఅంగన్వాడిఉపాధ్యాయురాలు రుకుంబాయి మధ్యాహ్న భోజన సిబ్బంది పూర్వ విద్యార్తులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్10/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండలంరుద్రారం గ్రామానికి చెందినమంగలిగంగయ్య గత కొ న్ని రోజుల క్రితం పొలం వద్దకు వెళ్లి అకస్మ త్తుగాకాలుజారి కిందపడిపోయి గాయపడ్డ విషయంతెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండ ల అద్యక్షుడు కురుమసాయిబాబా అతని ఇంటికి వెళ్లి పరామర్శించికుటుంబసభ్యుల తో మాట్లాడి ధైర్యం చెప్పారుఆయనతో పా టు పలువురు గ్రామస్థులు ఉన్నారు

## మండలంలో పులి సంచారం.

**పాదముద్రలు గుర్తించిన అధికారులు.**
**భయాందోళనలో ప్రజలు.**





**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 10/ అక్షరం న్యూస్:-**
ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలంలోని ఆలుబాక,బోదాపురం గ్రామ సమీపంలో గోదావరి పాయలోని పెద్దగడ్డ వద్ద పులి సంచరిస్తుందనే వార్త కలకలం రేపు తోంది.చుట్టుప్ర క్కల ప్రాంతాల ప్రజలను,రైతు లను,కూలీలను భయాందోళనకు గురిచేస్తుంది. పెద్దగడ్డలో పుచ్చ తోటకు కాపలాగా ఉన్న రైతులు సోమవారం రాత్రి పులిని చూశామని పులి గాండ్రింపు కేకలు వినపడ్డాయని తెలిపారు. పులి కనిపించే సరికి ప్రాణాలు పోయినట్టై యిందని తెల్లవారులు భయపడుతూ కాలం గడిపామని అన్నారు.తెల్ల వారిన తర్వాత గోదావరి పాయలోని పాదముద్రలను చూసి గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమా చారం అందించారు.సమాచారం అందుకున్న అధికారులు గోదావరి పాయ వద్దకు చేరుకొని పాదముద్రలను పరిశీలించి పులి పాదము ద్రలుగా నిర్ధారించారు.పులి సంచారం నిజమే నని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.దీంతో గోదావరి పరిసర ప్రాంతాల్లోని రైతులు,కూలీలు పంట చేలకు వెళ్లేందుకు భయపడుతున్నారు.పులి బారిన పడి పశువులు,మనుషుల ప్రాణాలకు హాని జరగకముందే పులి ఆచూకీ కనిపెట్టి పట్టు కోవాలని ప్రజలు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబరు 10:**
విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఉందని జిల్లా గ్రం థాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. సిఎం కప్ క్రీడోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే కబడ్డీ, వాలీబాల్ క్రీడలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మారజోడు రాంబాబును మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ మోహిన్ ముక్తాబ, ఎంపిడివో శ్రీనివాసులు, ఎంఇవో రఘునందన్ రెడ్డి, ఎస్ఐ నరేష్ శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని, అలాగే క్రీడలలో రాణిస్తు ఉజ్వల భవిష్యత కు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. అంతకు ముందు రాంబాబు విద్యార్థులతో కబడ్డీ ఆడగా, తహసీల్దార్ మోహిసిన్ వాలీబాల్ ఆడారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత,నాయకులు నీలం యువరాజ్,లోనే శ్రావణ్ కుమార్,ఉపాధ్యాయులుబాల్నేనాగభూషణం,యాకయ్య,ఉపేందర్, వైద్య సిబ్బందిఅనిత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటక మాజీ సీఎం ఎస్.ఎం.కృష్ణ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)**
కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు ఎస్.ఎం.కృష్ణ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేస్తూ మంగళవారం ఒక సంతాప ప్రకటన విడుదల చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని తన స్వగృహంలో ఎస్.ఎం.కృష్ణ తుదిశ్వాస విడిచారు. 15వ లోక్సభలో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలో ఎస్.ఎం.కృష్ణ విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, నాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి ఆయనతో చర్చించిన విషయాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన క్రమశిక్షణ గల నాయకుడిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నర్గావివిధ హెూదాల్లో ఎస్.ఎం.కృష్ణ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని ఆయన ప్రశంసించారు. ఎస్.ఎం.కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా సేవకు అంకితమై జీవితాంతం ప్రజల కోసం కృషి చేసిన వ్యక్తి ఎస్.ఎం.కృష్ణ మృతి రాజకీయ రంగానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అబద్దపు హామీలతో ప్రజలు విసిగిపోయారు

**-బిజెపితోనే తెలంగాణా అభివృద్ధి..-6అబద్దాలు 66మోసాలపై బిజెపి భారీ బైక్ ర్యాలీ..**

**-తెలంగాణాలో స్థానిక సంస్థలా ఎన్నికలలో బిజెపిదే అధికారం..**

**అబద్దపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పార్టీ అమలు చేయలేని సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్**

**ప్రపంచంలోనే బీజేపీ తిరుగులేని శక్తి వంతమైన పార్టీ కార్నర్ మీటింగులో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 10 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ యెడది పాలనను ఎండగడుతూ బీజేపీ ఆధ్వర్యంలో కార్నర్ సభ మంగళవారం రోజు సుల్తానాబాద్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం పెద్దపల్లి జెండా వద్ద నిర్వహించిన కార్నర్ సభలో దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచి సంవత్సరం గడుస్తున్నా ఏ ఒక్క హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అబద్దపు ప్రచాలతో ప్రజలను మభ్య పెట్టి గద్దెనెక్కిందని వృద్దులకు 4000 పింఛన్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే వస్తుందని మోసం చేసారని రైతులకు 500 బోనస్ ఇస్తా అని చెప్పి గెలిచాక సన్నరకం వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తాం అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు అలాంటి సాధ్యం కాని హామీలు ఇచ్చి అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు నిలదీసే రోజులు దగ్గరలో ఉన్నాయి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు ఇటీవల జరిగిన లోకసభ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి దక్కిన ప్రజాదరణే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు ఇక కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ 6అబద్దాలు, 66మోసాలతో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు బిజెపి ఉద్యమిస్తోందన్నారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ఓట్ షేర్ చాలా తక్కువ వచ్చిందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని అని స్పష్టం చేశారు "ముచ్చటగా మూడోసారి మోదీ" కేంద్రంలో విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోడీనే గెలిపించారని ప్రదీప్ తెలిపారు 70ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత అనే పదం వింటూ వచ్చాం కానీ మోడీ పాలనలో ఇంతవరకు ఆ మాట రాలేదని చెప్పారు పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఓట్లశాతం భారీగా పెరిగిందన్న ప్రదీప్ 13రాష్ట్రాల్లో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉందని మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీఏ అధికారంలో ఉందని దేశవ్యాప్తంగా మొత్తం 19రాష్ట్రాల్లో బీజేపీదే అధికారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి అని ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని ఘాటుగా విమర్శలు చేశారు అంతేగాక బీజేపీతో నేరుగా పోటీలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రతీసారి ఓటమి చెందిందని ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని సూచించారు తెలంగాణ సంపూర్ణాభివృద్ధి మంచి భవిష్యత్తు బీజేపీతోనే సాధ్యమని భరోసా ఇచ్చారు."మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విఫలం" కర్ణాటక హిమాచల్ ప్రదేశ్లో హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ప్రదీప్ అన్నారు ఇక తెలంగాణలోనూ రూ.12 వేలు ప్రతి ఆటోడ్రైవరుకు ఇస్తామని మోసం చేశారన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పే మాయలోళ్లని ప్రదీప్ ఎద్దేవా చేశారు రేవంత్ రెడ్డి కూడా మాయమాటలు చెప్పేవాడేనని తెలిపారు. తెలంగాణలో విద్యాభరోసా కార్డు హామీ ఇచ్చారని ఆ భరోసా ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు నిరుద్యోగులకు భృతి దొరకలేదన్నారు. రైతులకు రూ.15వేలు ఏమైందని ప్రశ్నించారు కౌలు రైతులకు రూ.12 వేలు అందిందా అని సభలో ప్రదీప్ ప్రశ్నించారు మహిళలకు రూ.2500 ప్రతీనెలా ఇస్తామని అన్నారని ఎవ్వరికైనా లభించిందా అని ప్రశ్నించారు షాదీ ముబారక్ ఒక తులంబంగారం ఒక లక్ష రూపాయల నగదు ఎక్కడని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించిన ప్రదీప్ అప్పులు చేస్తూ మనుగడ సాగించే ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ సాగించలేవని పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలో మూడో బలమైన ఆర్థిక దిశగా వెళుతున్నామన్నారు తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత ప్రాధాన్యతనిచ్చారన్నారని ప్రదీప్ స్పష్టం చేశారు అనంతరం ఆటో డ్రైవర్ లని సన్మానిచ్చారు ఈ సమావేశంలో గోమాస శ్రీనివాస్,గొట్టిముక్కల సురేష్ రెడ్డి శిలారపు పర్వతాలు కాసిపేట శివాజీ లావణ్య ఊళ్లేతిరుపతి ఎర్రోళ్ల శ్రీకాంత్ తంగేదా రాజేశ్వర్ రావు బిజెపి అన్ని మండలాల అధ్యక్షులు,ఇంచార్జ్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 14,15న మహాబలేశ్వర్ లో ఎన్టిపిసి ఆర్జెపిసి సమావేశం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రీజియన్ జాయింట్ పెర్ఫార్మెన్స్ కమిటీ సమావేశం ఈనెల 14 15న మహారాష్ట్రలోని మహాబలేశ్వర్ లో నిర్వహిస్తున్నారు. ఎన్ టి పి సి సదరన్ రీజియన్ లోని ప్లాంట్ల గుర్తింపు యూనియన్లు అధికార సంఘాలు ఎన్టిపిసి జిఎం హెచ్ఆర్ అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు రీజియన్ పరిధిలో ఉన్న ప్లాంట్ల పనితీరు విద్యుత్ ఉత్పత్తి ఉత్పాదకత తదితర అంశాలపై చర్చిస్తారు కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై చర్చలు జరిపి ముసాయిదా రూపొందిస్తారు అంతేకాకుండా రీజనల్ కమ్యూనికేషన్ మీటింగ్ కూడా ఈసారి నిర్వహిస్తున్నారు. కమ్యూనికేషన్స్ విభాగంలో వస్తున్న మార్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు నేర్చుకోవాల్సిన మెలుకువల గురించి తెలుసుకుంటారు ఈ సమావేశానికి రామగుండం ఎన్టిపిసి నుంచి గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టియు సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ అధికారుల సంఘం నియర్ నేతలు నవనీత్ రాథోడ్ మహేందర్ ఈ డి హెచ్ ఆర్ ఎ జి ఎం తదితరులు హాజరవుతున్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేత కౌశిక హరి జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 10 అక్షరం న్యూస్**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షులు కౌశిక హరి జన్మదిన వేడుకలను పెద్దపల్లి లో ముత్యం లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో మంగళవారం కౌశిక హరి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అందరికీ అండగా ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న కౌశిక హరి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు.ఆయన జన్మదిన వేడుకలను స్ఫూర్తి కేంద్రంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు,విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి పవన్ రెడ్డి,లవన్ కుమార్,శ్రీనివాస్, క్రాంతి, బాలు, కన్న స్వామి, క్రాంతి కుమార్,తదితరులు పాల్గొన్నారు

## వరి కొయ్యలను కలియ దున్నితే భూసారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 10:**

వరి కొయ్యలను పంట క్షేత్రాల్లో కాల్చవద్దని, వాటిని పొలంలో ట్రాక్టర్ తో కలియదున్నితే భూసారం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్టేషన్ ఘన్పూర్ ఏడిఎ వసంత సుగుణ అన్నారు. మండలం లోని భాంజీపేట గ్రామంలో వరి కొయ్యలను పంట క్షేత్రాలలో కాల్చివేసిన పంట పొలాలను ఆమె మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వలన వాతావరణ కాలుష్యం కలుగడంతో పాటు భూసారం దెబ్బతింటుందని రైతులకు సూచించారు. వరి నారుమళ్లలో జింక్ లోపం నివారణకు లీటర్ నీటిలో 2 మీల్లీ గ్రాముల జింక్ కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తర్ణాధికారి స్వాతి. రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల విద్యుత్ బిల్లు చెల్లించండి

**-ఎన్ పి డి సి ఎల్ ఎ ఈ అశోక్**


**రామగిరి (పెద్దపల్లి జిల్లా)డిసెంబర్ 10 అక్షరం న్యూస్:**



కమాన్ పూర్ మండల పరిధిలోని వ్యవసాయ బావుల మరియు బోర్ల బకాయిలు చెల్లించాలని కమాన్ పూర్ ఎన్ పి డి సి ఎల్ సబ్ స్టేషన్ ఏ ఈ నాల అశోక్ రైతులను ఒక ప్రకటనలో ప్రకట కోరారు. సంవత్సరానికి 365 రూపాయలు చెల్లించాలని రోజుకు ఒక రూపాయి మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నేరుగా సబ్ స్టేషన్ లో గాని లేక గూగుల్ పే ద్వారా ఫోన్పే ద్వారా రైతులు విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు. విద్యుత్ బిల్లులు అందరి వారు సబ్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు. అలాగే విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని పేర్కొన్నారు. వెంటనే బిల్లులు చెల్లించి విద్య సంస్థకు చేయూతనివ్వాలని ఆయన కోరారు.

## సిరిసిల్ల పట్టణంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**-ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ (అక్షరం న్యూస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశ్, రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ పద్మశాలి అధ్యక్షులు గోలి వెంకటరమణ, సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్, పిట్టల శ్రీకాంత్, పిట్టల దేవరాజ్, ఈగ రాజు, కొండి శంకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి కి కొత్త సీఎం డి పోస్ట్ భర్తీ కోసం దరఖాస్తులు కోరిన కేంద్ర ప్రభుత్వం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి లిమిటెడ్ కు కొత్త సిఎండి పదవి భర్తీ చేయడానికి పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ సెలక్షన్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఎన్ టి పి సి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న గురుదీప్ సింగ్ పదవీకాలం వచ్చే ఏడాది జూలై తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఆరు నెలల ముందుగానే కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ సెలక్షన్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. గత ఐదు సంవత్సరాల క్రితం ఎన్టిపిసి సీఎం డి గురు దీప్ సింగ్ కు కేంద్ర ప్రభుత్వం రిటైర్ అయ్యేవరకు ఐదేళ్లపాటు అదే పదవిలో కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత పది సంవత్సరాలుగా ఎన్టిపిసి సీఎండీగా గురుదీప్ సింగ్ వ్యవహరిస్తున్నారు. ఆయన హయాంలో దాదాపు 20వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. ఎన్టిపిసి అన్ని రంగాల్లో ముందుకు పోయింది. ఆయన హయాంలోనే ఎన్టిపిసి గ్రీన్ ఐపిఓ వచ్చి విజయవంతమైంది.

## బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఏలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి ...

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా, వినతి**






**ఖమ్మం/ వైరా డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)**

వైరా: బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఏలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఏలాంటి మినహాయింపు లేకుండా రైతులందరికీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లా లో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు, రెండు లక్షల రూపాయలు లోపు మాఫీ కాలేదు కానీ రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ విడతల వారిగా చేస్తామని ప్రకటించడం ద్వారా రెండు లక్షల రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి అయింది అని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం సరికాదని అన్నారు, బ్యాంకు లో అప్పు ఉండి చనిపోయిన రైతులకు రుణమాఫీ చేయడం లేదని, పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయడం లేదని అన్నారు బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు వైరా మండల అధ్యక్షులు మేడా శరబంధి కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం, హరి వెంకటేశ్వరరావు, మాదపాటి మల్లిఖార్జున్, సంక్రాంతి నర్సయ్య, పురుషోత్తం,పారుపల్లి శ్రీనాథ్, బాబు, కామినేని రవి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు మల్లెంపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 10**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఎం పార్టీ. మండల కార్యదర్శి దుద్దెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అమనగల్ గ్రామంలోసిపిఎం పార్టీ ఆధ్వర్యంలోప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 77 ఏళ్లు గడుస్తున్నా గ్రామాల ప్రజల పరిస్థితి దయానంద స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు సక్రమంగా లేక సైడ్ కాలువ లేక, రైతులకు పట్టాలు రాకా, వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు మంజూరు కాక ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ వైద్యులు అందుబాటులో లేక రోగులకు సరైన వైద్యం అందరం లేదన్నారు.

పరిసర ప్రాంతాలలో అశుభ్రంగా గడ్డి .బురద .చెత్త చెదారం తోటి హాస్పిటల్ ఉన్నది సరి అయిన అయిన మందులు లేక హాస్పటల్ సేవలు నిరుపయోగంగా ఉంటున్నాయని, గ్రామాల్లో లికోతులులి. లికుక్కలులి .విపరీతమైన ఉండటం వలన. రైతులు పంటలు నష్టం జరుగుతున్నాయని. ఇందిరమ్మ గృహాలు దళితవాడల్లో ఇల్లు నిర్మించి ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో నాగేల్లి సురేష్ ధర్మారపు శ్రీశైలం .వెంకటేష్ .లక్ష్మి వినోద్ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 10.**

ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకుంటే వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాసమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సిపిఎంకార్యక్రమం లో భాగంగా సిపిఎం వన్ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం మంగళవారం సిపిఎం పార్టీ ఇంటింటి కార్యక్రమం చేపట్టారు. పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డు గిరిప్రసాద్ నగర్ కాలనీలో వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు అధ్యక్షతనా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు పేదరికం నిర్మూలన మా ఎజెండా మేము అధికారంలోకొస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు.అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల మీద అధ్యయనం కోసం ఇంటింటికి సిపిఎం అని నినాదంతో వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా రానున్న రోజుల్లో పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారెంటీలకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వీటిని అమలు చరయ్యాకపితే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.57సం. దాటినా వాళ్లకు పింఛన్ ఇస్తానని చెప్పినా కెసిఆర్ ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్లే ప్రజల అగ్రహానికి ఫామ్ హౌజ్ లో కూర్చున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెష్ ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చెయ్యాలని అన్నారు. పేదలు నివసిస్తున్న కాలనీళ్ళో సైడ్ డ్రైన్ సరైన రోడ్లు విధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వీటిని పరిష్కరించాకపోతే ఎర్ర జండా ఊరుకోదాని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్,ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పల్లి ప్రమీల మాజీ వార్డ్ కౌన్సిలర్ పట్టణ కమిటీ సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ, పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకన్న, వీరనేని సుధాకర్, రమాదేవి, రాంబాబు, నల్లమాస వెంకన్న, వినయ్, ఉమా, నిర్మల, సరిత, పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వ చిహ్నం.. మన తెలంగాణ తల్లి విగ్రహం

**- కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు**

**- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

తెలంగాణ అస్తిత్వ చిహ్నం.. మన తెలంగాణ తల్లి విగ్రహం...కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ నేతలు కుట్రలు చేస్తున్నరని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ గారి పిలుపు మేరకు స్దానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసారు. అనంతర ఆయన మాట్లాడుతూ...

నిజాం పాలన నుంచి విముక్తి కోసం కమ్యునిస్టులు సాయుధ పోరాటం నడిపిస్తున్న కాలం లో నైజాం పాలకుల సాంస్కృతిక ఆచారాలు తప్ప, తమ సొంత భాష సంస్కృతి వంటి తెలంగాణ ప్రజల అస్థిత్వానికి ఆనాటి రాజరిక పాలనలో అంతగా చోటులేకుండదన్నారు. నాటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో భాగమైన ఆంధ్రా ప్రాంతం ప్రత్యేకాంధ్ర కోసం పోరాటాలు నడిపిందని అయితే...అనంతర కాలంలో తెలంగాణను విలీనం చేసుకున్న నాటి ఆంధ్రా నాయకత్వం, ఆంధ్రా మాత' భావనను వదిలివేసిందని తెలంగాణ తల్లి భావనను విస్మరింపచేసిందని, రెండింటినీ పక్కకు పెట్టి, తెలుగు తల్లి అనే భావనను ముందుకు తీసుకువచ్చరన్నారు.కుట్రపూరితంగా తెలంగాణ అస్థిత్వాన్ని మరిపించ చూసరని . 'మా తెలుగు తల్లికి మల్లె పూదండా' అంటూ ఆంధ్రా నాయకత్వం మనతో కూడా పాటలు పాడించిందని గుర్తు చేసారు. ఒక ప్రాంత ప్రజల అస్థిత్వానికి చిహ్నంగా వుండాల్సిన తల్లి రూపం దివ్యంగా భవ్యంగా భగవత్ స్వరూపంగా వుండాలె... ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునే విధంగా వుండాలె. ఇది మన తెలంగాణసంప్రదాయన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనివార్యంగా అస్థిత్వభావన ముందుకు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ తల్లి రూపానికి అంకురార్పణ జరిగిందన్నారు. కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందనిఈ చారిత్రక నేపథ్యం తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించిన కనీస సోయిలేని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారన్నారు.తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి రాజకీయ కుట్రతో తెలంగాణ తల్లిని అవమానించేలా డ్రామా కార్యక్రమం చేపట్టారన్నారు. తెలంగాణ తల్లి వెనుకబడ్డ ప్రాంతానికి గుర్తుగా కళావిహీనంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రచారం చేస్తున్నట్లుగా ఉందని తెలంగాణ తల్లి మిగతా అందరు తల్లుల లాగానే సిరిసంపదల ప్రతీకగా ఉండాలే తప్ప పేదగా ఉండకూడదని... ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమే అవుతుందన్నారు.ఈ ప్రపంచంలో ఆలిని మార్చినోడు ఉండొచ్చు కానీ, అమ్మను మార్చినోడు ఎవడూ ఉండరని, అది ఒక్క రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమవుతున్నదన్నారు.

తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అనేది, ఇది రేవంత్ ఆలోచననే అనుకోవడానికి లేదు, ఇది కాంగ్రెస్ కుట్ర అన్నారు. ముందు బతుకమ్మ చీరలను తీసేసారు.... ఇపుడు బతుకమ్మనే తీసేసారు... రాను రాను రాష్ట్రాన్ని కూడా తీసేసి విలీనం అంటారు కావొచ్చన్నారు. చెయ్యి గుర్తు కనిపించాలి అనే ఉద్దేశ్యంతో బతుకమ్మను నిమజ్జనం చేశారన్నారు. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు అధికారం చేతిలో ఉందని ఏకంగా తెలంగాణ తల్లి విగ్రహాన్నే మారుస్తారా... మీరు చెరిపేస్తున్నది... కేసీఆర్ గారి గుర్తులు కాదు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలన్నారు.రాష్ట్ర అధికార చిహ్నంలో చార్మినార్ వద్దన్నారు... కాకతీయ కళాతోరణం ఎందుకన్నారు... ఇప్పుడు తెలంగాణ తల్లే వద్దంటున్నారు ఇలాగే తెలంగాణ సమాజం ఊరుకుంటే.. రేపు తెలంగాణ రాష్ట్రమే ఎందుకంటార న్నారు.తెలంగాణ తల్లి చేతులోంచి బతుకమ్మను తీసేసినా కాంగ్రెస్ కు తెలంగాణ గడ్డపై ఇగా బతుకులేదు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవంపై కాంగ్రెస్ చేసిన దాడి ఇది, ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి గాని తల్లి రూపురేఖలు కాదని ఈ కాంగ్రెస్ తల్లికి ఎప్పటికి తెలంగాణ గల్లిలో స్దానం ఉండదని తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ఈ ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి క్షమించరన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి అయుత శివకుమార్ కుమ్మరి శ్రీనివాస్ కవిత సరోజిని మాల విజయ రెడ్డి నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ చెలకలపల్లి శ్రీనివాస్



మేతుకుదేవరాజ్ నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ మేడి సదయ్య పిల్లి రమేష్ సట్టు శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డితోకల రమేష్ ఇరుగురాళ్ల శ్రావన్ కిరన్ జీ బుర్ర వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ కర్రావుల రామరాజు వడ్లకొండ మహేందర్ గుర్రం పద్మ మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికార అందించాలి

**పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.**

**పదిలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించలే చూడాలి-వసతి గృహంలో సౌకర్యాల కొరత.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 10.**

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించినట్లు జి సి డి ఓ సుగుణ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను జి సి డివో సుగుణ తనిఖీ చేశారు. అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలి, విద్యార్థుల పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలని వసతి గృహ నిర్వాహకురాలు అనితకు సూచించినట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా తర్ఫీదు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు. వసతి గృహంలో విద్యార్థులకు సరిపడ పడకగదులు, మరుగుదొడ్లు, స్థానపు గదులు లేవని తెలిపారు. వీటిపై ఉన్నతాధికారులకు నివేదికలు పప్పన్నట్లు తెలిపారు. వారి వెంట ఏ టి డి ఓ దేశ్ రామ్ నాయక్ ఉన్నారు.

# నేటి నుండి రామగుండంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక,ఇన్ స్పైర్ అవార్డ్స ప్రదర్శనలు : డి.ఇ.ఓ డి.మాధవి

**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 10 అక్షరం న్యూస్**

జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక,ఇన్ స్పైర్ అవార్డుల ప్రదర్శనలను ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.టి.పి.సి జ్యోతినగర్ రామగుండంలో నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ,ఎన్.సి.ఈ.ఆర్.టి ఆదేశాల మేరకు ముదు రోజుల పాటు జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన(డి.ఎల్.బి.వి.పి-2024బి25)%ఌ% జిల్లా స్థాయి ఇన్ స్పైర్ అవార్డ్స మనాక్ (డి.ఎల్.ఇ.పి.సి-2023బి24) ప్రదర్శనలను ఒకే వేదికపై నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు.'సుస్థిరమైన భవిష్యత్తు కొరకు శాస్త్ర సాంకేతికత' అనే ప్రధాన అంశంపై ఆహారం,ఆరోగ్యం%ఌ%పరిశుభ్రత,రవాణ-సమాచార రంగం,సేంద్రీయ వ్యవసాయం,విపత్తుల నిర్వహణ,గణిత నమూనాలు%ఌ%కంప్యూటేషనల్ థింకింగ్,వ్యర్థాల నిర్వహణ,వనరుల నిర్వహణ లాంటి ఏడు ఉప అంశాల్లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.అలాగే ఇన్ స్పైర్ అవార్డ్స మనాక్ ప్రదర్శనలో భాగంగా జిల్లా నుండి ఎంపికైన 71 మంది విద్యార్థులు పాల్గోనున్నట్టు తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకుని ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులందరూ తమ సమాజహిత వినూత్న ఆవిష్కరణలతో,సంక్షిప్త సమాచారం,గైడ్ టీచర్ వెంట బుధవారం ఉదయం 9.00 గంటల వరకు ఎన్.టి.పి.సి పాఠశాలకు చేరుకోవాలని తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమం,భోజన అనంతరం జిల్లాలోని పాఠశాలల విద్యార్థులను ప్రదర్శన తిలకించుటకు అనుమతిస్తారని తెలిపారు.ఈ నెల 12వ తేదీన సుస్థిర భవిష్యత్తు-ఆరోగ్యంకు చిరుధాన్యాలు పై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఒక పాఠశాల నుండి ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే హాజరు కావాలని పేర్కొన్నారు.

# కొత్తగూడ మండల కేంద్రం లో 43వ రాష్ట్ర మహా సభల పోస్టర్‌లను ఆవిష్కణ

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ డిసెంబర్ 10 (అక్షరం న్యూస్)**



కొత్త గూడ మండలం లోని ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వేల్పుల రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఏబీవీపీ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులను దేశభక్తులుగా తయారు చేస్తుందని, విద్యార్థులలో సేవాభావాలను పెంపొందిస్తూ సామాజిక సేవలు ముందు ఉంచుతూ జాతీయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తుందని ఏ విధంగా విద్యార్థులు అసంఘటిత కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిందర్ పూర్వ కార్యకర్తలు బోనాల ప్రవీణ్ ,బోడ నవీన్ నాయక్,గూడూరు దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చినమాటకుకట్టుబడిక్రమబద్ధీకరించాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 10.**

ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరసన దీక్షలను చేపట్టారు. మంగళవారం ఐదో రోజు దీక్షకు సంఘీభావం తెలిపిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రభాకర్ లు మాట్లాడుతూ విద్యా శాఖలో ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు దీక్షలు చేస్తున్న సమయంలో పిసిసి అధ్యక్షుని హోదాలో వచ్చినటువంటి మీరు వారికిచ్చిన మాటను నిలబెట్టుకొని 19,000 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి లేదంటే తక్షణమే ఫేస్ కి అమలు చేసి వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని కోరారు.సమగ్ర శిక్షలో 70 శాతం మంది మహిళలే ఉద్యోగులుగా ఉన్నారు. ఏ ప్రభుత్వమైనా మహిళలను బాధపెట్టినట్లయితే ఆ ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా పోయిన సందర్భాలు మనం చూసాం కాబట్టి మీరు ఇచ్చిన మాట ప్రకారం ఎక్కువ శాతం మహిళలు ఉన్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే న్యాయం చేయాలని హెచ్చరిస్తున్నాం, ఒకవేళ వారికి న్యాయం చేయనట్లయితే భవిష్యత్తులో వారు చేయబోయే పోరాటాల్లో టీపీటీఎఫ్ ముందు వరుసలో ఉండే వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలకు సంఘీభావం తెలిపిన వరిలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టిపిటిఎఫ్ వివిధ మండలాల నాయకులు,సమగ్ర శిక్ష ఉద్యోగులు , ప్రభాకర్, అనిల్ గణేష్ రవి బాబూలాల్ రాజశ్రీ, పార్వతి తదితరులు ఉన్నారు.

# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**.. అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -10 అక్షరం న్యూస్**

మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని మండలంలోని పవర్ హౌస్ కాలనీ, అంగళూరు , గుంజ పడుగు, నాగారం గ్రామాలు, రామగిరి మండలంలో సుందిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణులి కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వీరన్న ఆలయ భూముల పరిరక్షణ కోసం దీక్షకు సిద్ధం**

# దేవాలయ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది

**వీరన్న బ్రహ్మోత్సవాల టెండర్లలో అవకతవకలు**

**ఆలయ భూములు కబ్జా కు గురవుతున్న పట్టించుకోని అధికారులు**

**బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 10(అక్షరం న్యూస్):**



వీరన్న ఆలయ భూముల పరిరక్షణ కోసం బిజెపి ఆధ్వర్యంలో దీక్షకు సిద్ధమైనట్లు బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 10 లోపు దేవాలయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే కొత్తకొండ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆలయ అభివృద్ధి పనులకు రూ .10 లక్షల నిధులు మంజూరు చేస్తామని చెప్పినా, ఆలయ ఈవో ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని అన్నారు. జనవరిలో నిర్వహించబోయే వీరన్న బ్రహ్మోత్సవాల టెండర్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వీరభద్ర స్వామి బంగారు ఆభరణాల విషయంలో, ఆలయ భూముల లెక్కల్లో భక్తులకు అనేక సందేహాలు ఉన్నాయని చెప్పారు. భూ కబ్జా కోరులకు ఆలయ అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయ భూముల సర్వేకు కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ వీరన్న ఆలయం పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ శ్రీనివాస్, బొజ్జపూరి పృథ్వీరాజ్, సాయి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు

**కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..**

**జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**



**ఖమ్మం/వైరా డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)**

తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ఖ్యాతికి, సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ ప్రతి ఇంట్లో ఆడబిడ్డలకు ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, సమైక రూపం, తల్లి ఆశీర్వాదం అన్ని కలగలిపిన నిండైన రూపమే తెలంగాణ తల్లి రూపమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల పక్షాన కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# సిరియా' లో అధికార మార్పు.ఫలించిన 13 ఏళ్ల సంఘర్షణ

## ముగిసిన అసద్ శకం



**సుల్తానాబాద్ /అక్షరం ప్రతినిధి.**

(మహమ్మద్ యూసుఫ్ అలి).సిరియా' అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశాన్ని విడిచి పారిపోవడం తో 54 ఏళ్ల అతని కుటుంబపాలన అత్యంత నాటకీయంగా ఆదివారం రోజు ముగిసింది. దీంతో గత 13 సంవత్సరాలుగా ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న కొన్ని ఉద్యమ సంస్థలు అధికారం అందుకునే దిశలో అడుగులు వేస్తున్నా యి. సిరియాలో అగ్ర రాజ్యాల ప్రమేయం పెరగడం తో చాల కాలంగా ఈ అంతర్యుద్ధం కొనసాగింది. ధన,ప్రాణ నష్టాలు విపరీతంగా జరిగాయి. ఎంతోమంది దేశం విడిచి వేరే దేశాలకు వలస వెళ్లిపోయారు.సిరియా కు మద్దతుగా రష్యా,ఇరాన్.నిలువగా, ఆందోళన కారులకు అండగా అమెరికా నిలిచింది.1970ల్లో అసద్ తండ్రి హాఫెజ్ అల్ అసద్ అధ్యక్షుడైనప్పటి నుంచి ఆదివారం దాకా ఆ కుటుంబమే సిరియాను శాసించింది. తండ్రి మరణం తర్వాత 2000 సంవత్సరంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన బషర్ అల్ అసద్ తన అధికారాన్ని కాపాడుకునేందుకు 2011 నుంచి 13 ఏళ్లుగా రకర కాల ప్రయత్నాలు చేశారు. దేశంలో రాజకీయ అనిశ్చితి, ప్రజా తిరుగుబాటు అధికమైనప్పుడు బషర్ అల్ అసద్ తండ్రి హాఫెజ్ అల్ అసద్ 1970లో అనూహ్యంగా అధ్యక్షుడు అయ్యారు. షియా పద్ధతులను ఆచరించే అలావీట్ అనే మైనార్టీ వర్గానికి చెందిన హాఫెజ్ సిరియా రక్షణ మంత్రిత్వ శాఖ, వాయుసేన కమాండర్ ఇన్ చీఫ్ గా ఉండేవారు. అధ్యక్షుడయ్యాక విభజించి పాలించు విధానంతో దేశంలో వర్గపోరుకు తెరలేపి తన అధికారాన్ని నిలబెట్టుకున్నారు. సైన్యం, సెక్యూరిటీ సర్వీసెస్ సహా ప్రభుత్వంలోని కీలక పద వుల్లో అలావీట్లు, తన కుటుంబ సభ్యులను నియమించి సున్నీల ప్రాబల్యాన్ని క్రమంగా తగ్గించేశారు. దేశ జనాభాలో 12 నుంచి 15 శాతం మాత్రమే ఉన్న అలావీట్లు హాఫెజ్ అధికారానికి అండగా నిలబడ్డారు. హాఫెజ్ 30 ఏళ్లకు పైగా సిరియాను ఓ నియంతలా శాసించారు. బషర్ అల్ అసద్ దేశ అధ్యక్షుడు అవ్వడం అత్యంత నాటకీయంగా జరిగింది. హాఫెజ్ తన పెద్ద కుమారుడు, అసద్ అన్నయ్య. బసిల్ను తన వారసుడిగా ప్రకటించారు. అయితే, 1994లో జరిగిన ఓ కారు ప్రమాదంలో బసిల్ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో లండన్ లో కంటి వైద్యుడిగా పని చేస్తోన్న అసద్ తెరమీదకి వచ్చారు. ఉన్నపళంగా అసద్ ను



స్వదేశానికి రప్పించి సైనిక శిక్షణ ఇప్పించి, కల్నల్ హోదా కల్పించడం తో పాటు భవిష్యత్తు నాయకుడు బషర్ అల్ అసద్ అనే సందేశం ప్రజల్లోకి పంపారు. అయితే, హాఫెజ్ 2000లో మరణించే నాటికి ఆసద్ వయస్సు 34 ఏళ్లు. కానీ దేశ అధ్యక్షుడు అవ్వాలంటే ఓ వ్యక్తికి కనీసం 40 ఏళ్లు ఉండాలి. అయితే, అసద్ కోసం ఈ కనీస వయస్సు పరిమితిని 40 నుంచి 34కు తగ్గిస్తూ పార్లమెంట్ చట్టం చేసేసింది. దాంతో డాక్టర్ అసద్ తన తండ్రి వారసుడిగా అధ్యక్ష పదవి ను పొందారు. అసద్ కుటుంభం సిరియాను 54 సంవత్సరాలు పరిపాలించింది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది, గత కొన్ని సంవత్సరాలుగా అరబ్బు దేశాలలో జరుగుతున్న రాజకీయ అధిపత్య మార్పు తో ఆయా దేశాలు దాదాపుగా చిన్నా భిన్నమై పోయాయి ఒక్క ఈజిప్టు తప్ప వేరే ఏ దేశంలో కూడా సుస్థిర పాలన లేదు. పైగా అధికార మార్పిడికి చురుగ్గా పని చేసిన సంస్థలు అధికారం తమకే కావాలంటూ గొడవలకు దిగడంతో రాజకీయ అనిశ్చితి నెలకొంది. అదే బాటలో అధికార మార్పిడి కోసం చేసిన పోరాటంలో ప్రముఖంగా ఐదు సంస్థలు పాల్గొన్నాయి.ఈ ఐదు సంస్థలు తమలో తాము గొడవలు లేకుండా ఒక సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచడంలో సఫలం అవుతాయా లేక మరో అనిశ్చిత రాజ్యాంగా సిరియా మారబోతుందా? కాలమే సమాధానం చెబుతుంది.

## కౌశిక హరి జన్మదిన సందర్భంగా ధర్మశాస్త్రలో అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్ టి పిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేశరామ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరన్న జన్మదిన సందర్భంగా సడవేని రాజు ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక పోచమ్మ గుడి వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు తోడేటి శంకర్ గౌడ్ ,పున్నం శశికుమార్, చిక్కుడు శేఖర్, గడాపురం కళ్యాణ్ , బిబ్బెర తిరుపతి, కందుకూరి రాజు, ఉప్పు సాయికుమార్, సాగర్, అల్లకుంట రాజేందర్, బాణాల వంశీకృష్ణ, మమునురి అనిల్, గొట్టే నరేష్, అల్లగుంట రాజేందర్, ఆకుల ప్రశాంత్, రఘువరన్, కందుకూరు సాయి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 10 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ మైదానంలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి కబడ్డీ కోకో క్రీడలను పెద్దపల్లి డిఈఓ మాధవి ఏఎంఓ షైక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన ముగిసిన సందర్భంగా ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా పల్లె ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని యువత ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వకీల్, ఎంపీడీవో రామ్మోహన్ చారి,ఎంఈఓ మహేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సునీత పీడీలు, కొత్తి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, బండి కుమారస్వామి, సారయ్య, మణిమాల కృష్ణవేణి, వినోద్, క్రీడాకారులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 10.**

వృత్తిలో ప్రమాదాలు నివారణకు కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పెరుమళ్ళ జగన్నాథం భవనంలో కల్లుగీత కార్మికుల సంఘం సమావేశం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును జూలై 14 వ తేదీన లస్కర్ గూడ లో గీత కార్మికుల తో సభ నిర్వహించి విడుదల చేశారని తెలిపారు. ఈ ఐదు నెలల కాలంలో పదివేల మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 50 వేల మంది ఉన్నారు. సభ్యత్వం లేకుండా వృత్తి చేసే వాళ్ళు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. కొన్ని గ్రామాల వారికి ఇంకా రాలేదని, వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారు. మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారన్నారన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా రూ.. 7 కోట్ల 90 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు పడావు పడి ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే దీన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గీత కార్మికులందరికీ సభ్యత్వం, పెన్షన్ , సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని అన్నారు. ఇటీవల జరిగిన మహబూబాబాద్ జిల్లా సదస్సును జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో... గునిగంటి మోహన్ మోడంవెంకటేశ్వర్లు బబ్బురి ఉప్పలయ్య,పానుగంటి వీరస్వామి, మొగుళ్ళ యాకన్నా, శీలం సత్యనారాయణ రెడ్డి, మల్ల శ్రీనివాస్ గుదే వెంకన్న గునగంటి మల్లయ్య ఆనపురం రవి కొయ్యడి యాకన్న గిరగాని శ్రీనివాస్ దోమటి సోమయ్య ముంజల వీరస్వామి రాగి పెళ్లి వెంకటేశ్వర్లు గుర్తురు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్ల లో తెలంగాణ తల్లి కి క్షిరాభిషేకం.



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 10 అక్షరం న్యూస్:**

కల్వచర్ల గ్రామ బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి కి క్షిరాభిషేకం చేశారు. గ్రామ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ నాయకులు మ్యాదరా వేన కుమార్ యాదవ్, బొంకూరి పోశం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి ప్లెక్సీ కి క్షిరాభిషేకం చేశారు. ప్రభుత్వం తెలంగాణ విగ్రహం మార్పు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకమన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు జాపతి శేఖర్, రెండ్ల కుమారస్వామి, రెండ్ల అశోక్, మెట్టు కిష్టయ్య, తాటి శంకర్, బూడిద మంగ, సైండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## సర్వ శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 10.**

సర్వ శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ పార్టీ పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు. సర్వ శిక్ష ఉద్యోగులు తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. మంగళవారం ఐదో రోజు దీక్షకు సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే అమలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. సర్వ శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధీకరించి, పే స్కేల్ వర్తింప చేయాలని అన్నారు. ఇట్టి విషయంపై అవసరమైతే తమ పార్టీ ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు దృష్టికి తీసుకు వెళ్లి ముఖ్యమంత్రితో మాట్లాడే విధంగా చూస్తామని తెలిపారు.ఈ దీక్షలకు సంఘీ భావం తెలిపిన వారిలో సర్వ శిక్ష ఉద్యోగులు నేత మహంకాళి వీరన్న, పెరుగు కుమా ర్, మంద శంకర్, వంకాయలపాటి చిరంజీవి, డి రమేష్, పొలగాని శీను, ఉన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్న వ్యక్తి

### పంక్చర్ షాప్ ఎండీ అఫ్జల్ కి ఏసీపీ జి కృష్ణ సన్మానం



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 10 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ఉదయం చందపల్లి కి చెందిన గజరంగి పోశెట్టి తన భార్య పిల్లలతో బైక్ పై 4వ తేదీన చంధపల్లి నుండి బందంపల్లి కి వెళ్లుతుండగా బైక్ పై నుండి వారి హ్యాండ్ బ్యాగ్ ఎక్కోడో పడిపోయినదని అట్టి బ్యాగులో తులం బరువు గల జత చెవి కమ్మలు జత మాటీలు ఉన్నయని పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావుకి ఫిర్యాదు చేయగా పెద్దపల్లి పట్టణంలోని సీసీ కెమెరా ల ద్వారా పెద్దపల్లి బస్ స్టాండ్ సిగ్నల్ పాయింట్ నుండి బంధంపల్లి ఫ్లై ఓవర్ మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయినట్లుగా గుర్తించి అట్టి ఏరియా లో విచారిస్తుండగా శాంతి నగర్ పెట్రోల్ బంక్ దగ్గర్లో పంక్చర్ షాప్ నడుపుకునే ఎండీ అఫ్జల్ మోమిన్ పుర అనే అతనిని స్వయంగా పోలీస్ లను సంప్రదించి తనకు హ్యాండ్ బ్యాగ్ దొరికింది అని పోలీస్ లకు అప్పగించారు అని తెలిపారు మంగళవారం రోజున పెద్దపల్లి ఏసీపీ సమక్షంలో అట్టి బ్యాగ్ లో గల జత చెవి కమ్మలు జత మాటీలను పోగొట్టుకున్న వారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు నిజాయితీని చాటుకున్న ఎండీ అఫ్జల్ ను ఏసీపీ జి కృష్ణ సన్మానించడం జరిగింది.

## కళాకారులను మోసం చేసిన గత సర్కార్

**ఉద్యోగాలు ఇస్తామని మోసం**

**కూటికి లేక అలమటించిన కళాకారులు**

**తెలంగాణ ఉద్యమ కళాకారుడు, సినీ నటుడు కనకం వెంకట్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 10(అక్షరం న్యూస్):**

తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ గళంతో, కాలికి గజ్జె కట్టి ఆడి, పాడిన కళాకారులను గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని తెలంగాణ ఉద్యమ కళాకారుడు, సినీ నటుడు కనకం వెంకట్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ మోసపూరిత హామీలతో కళాకారులు కూటికి లేక అలమటించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా పాలన సర్కార్ కళాకారుల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఉద్యమ సమయంలో ప్రజల పక్షాన నిలబడి గొంతెత్తి పాడిన కళాకారులను ప్రజా పాలన ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 12,13 తేదీల్లో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ కవి, గాయకుడు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో 'పాటల పల్లకిలో 32 గంటలు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్సీలు రానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ప్రతి క్రీడాకారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలి

**-ఆర్జీ-3 జియం నరేంద్ర సుధాకర్ రావు**

**-సింగరేణి క్రీడా పోటీలు ప్రారంభోత్స**




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 10 అక్షరం న్యూస్:**

ప్రతి క్రీడాకారుడు నైపుణ్యాన్ని పెంచుకొని కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. మంగళవారంరామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను మంగళవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో 6 బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1%డ%2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలకు వారితో పాటు మరొక ముఖ్య అతిథిగా హాజరైన అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పతకాలను అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం లు జి.రఘుపతి, బండి నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి. సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో మేక మృతి



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 10 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మేడోకొండ మహేష్ కు చెందిన మేక మంగళవారం విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. మేకలను మేడిపల్లి శివారులోని కనవేన. సదానందం పొలం వద్ద మేపుతుండగా, అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో మేక అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ. 20 వేలు ఉంటుందని యజమాని మహేష్ తెలిపారు. విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో లైన్ మెన్ బండారి శివ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : ముక్కోటి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు. పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణం లో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు.తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో పర్యాటకరంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలో పర్యాటకులు గిరిజనుల యొక్క సాంప్రదాయం ఉట్టిపడేలా మరియు పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపే విధంగా నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలోజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో మూడు దశాబ్దాలుగా ప్రతి ఏట అత్యంత ప్రతిష్టాకరంగా నిర్వహిస్తున్న 29వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు డిసెంబర్ 26 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్ లు తెలిపారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నెహ్రూ కప్ షెడ్యూల్ ని విడుదల చేయడం జరిగింది టోర్నమెంట్లో విజేతకు రూ.50,000 వేలు, ట్రోఫి, రన్నర్స్ కు రూ.30,000 వేలు,ట్రోఫీ వీటితో పాటు టోర్నమెంట్లో ప్రతిభ చాటిన వారికి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ తదితర అవార్డ్స్ తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తిగల ప్రముఖ పేరొందిన క్రికెట్ జట్లు డిసెంబర్ 20వ తేదీలోగా తమ ఎంట్రీలను కన్వీనర్,ఎస్ కే సలీం,అబ్బాస్ ఫుట్ వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం, సెల్ 9440101108 అనే చిరునామాకు పంపించగలరని వెల్లడించారు గత 30 ఏళ్లుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈసారి నిర్వహించే ఈ టోర్నమెంట్ కూడా ఎప్పటిలాగే అందరూ తమ అమూల్యమైన సలహాలు, సహకారం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తల్లి ప్రతిమను మార్చడం బాధకరం

- బీఆర్ ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం అసంబద్ధం
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 10 / అక్షరం న్యూస్ : తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం ధగ ధగ మెరిసిపోతూ నిండు ముత్తైదువులా ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఆ ప్రతిమను మార్చడం బాధకరమని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఎద్దేవా చేశారు. కొత్త ప్రతిమను అసలు సిసలైన తెలంగాణ తల్లి అని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయంలో స్థాపన చేసినందుకు నిరసనగా తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి ప్రతిరూపం మార్చడం బాధకరమని మండిపడ్డారు. ఉద్యమ కాలం నుంచి ఉన్న తెలంగాణ తల్లి ప్రతిరూపం మార్చడం అనైతికమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలకులు గత పాలనలో చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకునేలా, వాటిని ప్రజల నుంచి దూరం చేసేలా వ్యవహరించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నవ్వుల పాలు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ళ ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గుట్టమిది నరేందర్, సంఘం శ్రీకాంత్, విటల్, ఉపేంద్రనాథ్ రెడ్డి, బుధోలు బాబు, భాను చందర్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, రాజేంద్రప్రసాద్, బొడ్డు శ్రీధర్, విజయలక్ష్మి, మహేశ్వరం సుమన్, ప్రవీణ్, రాజు, శ్రీనివాస చారి, తిరుపతి, మహేష్, ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 మండల స్థాయి పోటీలను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : సీఎం కప్ 20 24 మండల స్థాయి పోటీలను ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం

జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రారంభించడం జరిగింది ఈరోజు, వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించడం జరిగింది ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్ పి ఓ భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో, పీడీ లు మరియు పి ఈ టి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం.



తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక తెలంగాణ తల్లి.
గతంలో ఉన్న విగ్రహాన్ని కొనసాగించాలి.
బిఆర్ఎస్ పార్టీ.

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు..

ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ విగ్రహం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికగా ఉందని అట్టి విగ్రహాన్ని కొనసాగింపు చేయాలని అన్నారు.. ఉద్యమ సమయంలో మేధావులు ఉద్యమకారులు ఎందరో నివాళు లర్పించిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం అని అన్నారు..ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విగ్రహాలు మార్చడం పేర్లు మార్చడం వల్ల ఉపయోగం లేదని అన్నారు నేడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా గతంలో ఈ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయని అప్పుడు లేని ఆలోచన ఇప్పుడు ఎందుకు వచ్చిందని అన్నారు..ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకొని పాత విగ్రహాన్ని కొనసాగించి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్. మండల పార్టీ నాయకులు బత్తుల నరసింహులు .గుంజ ఏడుకొండలు. రామకృష్ణ చిట్టిమల్ల అనిల్ .అంబటి కర కృష్ణ. యువజన నాయకులు బద్ది బాబి ప్రదీప్. రాసాల శివకుమార్ అంబటి కర్ర రవి వర్మ. సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు .మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి. పూజల లక్ష్మి .సలోమి .ప్రియాంక. కల్లూరి శ్రీరాములు సోంపాక మధు. రోహిత్ పాషా. తదితరులు ఉన్నారు

## డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో మూడు దశాబ్దాలుగా ప్రతి ఏట అత్యంత ప్రతిష్టాకరంగా నిర్వహిస్తున్న 29వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు డిసెంబర్ 26 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్ లు తెలిపారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నెహ్రూ కప్ షెడ్యూల్ ని విడుదల చేయడం జరిగింది టోర్నమెంట్లో విజేతకు రూ.50,000 వేలు, ట్రోఫి, రన్నర్స్ కు రూ.30,000 వేలు,ట్రోఫీ వీటితో పాటు టోర్నమెంట్లో ప్రతిభ చాటిన వారికి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ తదితర అవార్డ్స్ తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తిగల ప్రముఖ పేరొందిన క్రికెట్ జట్లు డిసెంబర్ 20వ తేదీలోగా తమ ఎంట్రీలను కన్వీనర్,ఎస్ కే సలీం,అబ్బాస్ ఫుట్ వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం, సెల్ 9440101108 అనే చిరునామాకు పంపించగలరని వెల్లడించారు

## మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**డీఈఈ దివ్య జ్యోతి సంతకాలు చేసిన ఫైళ్లను తీసుకెళ్లినట్లు సమాచారం**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 10 / అక్షరం న్యూస్ :

రంగారెడ్డి జిల్లా గండిపేట మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులపై ఈ మధ్య కాలంలో ఫిర్యాదులు పెరిగిపోవడంతో మంగళవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. తరచుగా ఫిర్యాదులు వస్తుండడంతో ఏసీబీ అధికారులు జరిగిన, జరుగుతున్న అక్రమాలపై ఆరా తీస్తూ గత రెండు సంవత్సరాల కాలంలో కోట్ల రూపాయలు దారి మళ్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టారని, ప్రత్యేకించి డీఈఈ దివ్యజ్యోతి ఇంట్లో దొరికిన డబ్బు విషయమై కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తుంది. విచారణలో భాగంగా ఆవిడ సంతకాలు చేసిన ఫైళ్లను తమతో పాటు తీసుకెళ్లినట్లు సమాచారం.

## గణిత పారవ పరీక్ష లో విజేతలకు బహుమతుల పంపిణీ

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 10 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యార్థులకు గణిత ప్రతిభ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు.పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 27 మంది విద్యార్థులు ప్రతిభా పరీక్ష రాశారు.వీరిలో విజేతలను ప్రకటించారు.విజేతలకు చొప్పదండి పట్టణానికి చెందిన హిమవాణి ట్రేడింగ్ కంపెనీ యాజమాని పాత శ్రీనివాస్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతులను అందించారు. వీటిని మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు,స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం అధ్యక్షులు కానుగంటి రాజమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కారానికి ప్రజాభిప్రాయ సేకరణ

పాల్గొన్న సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 10 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారంలో బీఆర్ ఎస్ పార్టీ తమ వంతు చొరవను చూపడం జరుగుతుందని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ వెల్లడించారు. మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వివరించారు. వెంటనేవాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులను



ఎదుర్కొంటున్నారన్నారు. మణికొండ పైప్ లైన్ రోడ్ లో ఉన్న వైన్ షాపును తక్షణమే వేరొక చోటకు మార్చాలని, పైప్ లైన్ రోడ్ లోని డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దాలని, రోడ్డు ట్రాఫిక్ కు అనుకూలంగా కరెంటు స్తంభాలను మార్చారన్నారు. పార్కింగ్ సమస్య తీవ్రమైందని, ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేయడం, ఆర్టీఏ ఆఫీస్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించడం, వీధి లైట్లు ఇతర వాటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బిఆర్సీ, మర్రిచెట్టు, పంచవటి కాలనీ వరకు కూడలి రోడ్లలో ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ళ ధనరాజ్, రూపారెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, గుట్టమిది నరేందర్, ఏర్పుల శ్రీకాంత్, విటల్, సంఘం శ్రీకాంత్, మల్యాద్రి నాయుడు, ఉపేంద్రనాథ్ రెడ్డి, బుద్దోల్ బాబు, భాను చందర్, యాలాల కిరణ్, షేక్ ఆరీఫ్, రాజేంద్రప్రసాద్, బొడ్డు శ్రీధర్, కీర్తిలతా గౌడ్, విజయలక్ష్మి, దీపక్, సుమ, మంజు, అనుషా, మహేశ్వరం సుమన్, ప్రవీణ్, రాజు, శ్రీనివాస చారి, మహేష్, ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ కావాలా నాయనా..





## ఏడాదికి కేవలం రెండు నెలలే.. ఈ స్వీట్ హిస్టరీ తెలిస్తే ఇక వదలరు.....

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్ : – సంగారెడ్డి జిల్లాలో ఆ లడ్డూకు ఓ ప్రత్యేకత ఉంది. ఆ లడ్డూ తినడం మన ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అలా అని ఈ లడ్డూ ఎప్పుడు పడితే అప్పుడు దొరకదు అండోయ్. కేవలం సంవత్సరంలో ఒకేసారి అది కూడా చలికాలంలోనే దొరుకుతుంది. ఈ లడ్డూ కోసం సంవత్సరం మొత్తం ఎదురుచూసే వాళ్లు కూడా ఉన్నారు తెలుసా.! లడ్డూకి సంబంధించి వివరాల్లోకి వెళ్తే..

సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి, నారాయణఖేడ్ జహీరాబాద్ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకమైన స్వీట్ కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. దాని పేరే 'మురుండా లడ్డు'. ఈ స్వీట్ సంవత్సరంలో కేవలం రెండు నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుంది. నవంబర్, డిసెంబర్ సమయంలో ఈ లడ్డూ దొరుకుతుంది కేజీ 250 నుండి 300 వరకు ఉంటుందని అంచనా ఈ లడ్డూ కోసం ప్రజలు కొన్ని నెలల ముందు నుంచే కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటారు. ఈ లడ్డూకు అంత క్రేజ్ మరి.. ఈ లడ్డూను అందరూ తయారు చేయలేరు. తరతరాలుగా ఇందులో ప్రావీణ్యం సంపాదించిన కర్ణాటకలోని బీదర్ ప్రాంతంలో ప్రత్యేక వంటవారితో దీనిని తయారు చేయిస్తారు. ఈ లడ్డూను సంప్రదాయ పద్ధతుల్లో తయారుచేస్తారు. ఈ లడ్డూ తయారికి చాలా సమయం తీసుకుంటుంది. దీన్ని తయారు చేయడానికి ప్రధానంగా చెరుకు రసం, కొబ్బరి పొడి, కాజూ, కిస్మిస్, బాదం, నువ్వులు, నెయ్యి, వివిధ పప్పు దినుసులతో పాటు మక్క పిండిని సైతం ఉపయోగిస్తారు.

దీని కారణంగా దాని పొరలు చాలా స్ఫుటంగా, రుచిగా ఉంటాయి. మురుండా లడ్డూలో పోషకాలు(కాల్షియం, విటమిన్స్) సమృద్ధిగా ఉంటాయి. దీన్ని సిద్ధం చేయడానికి గంటల కొద్దీ కష్టపడాల్సి వస్తుంది. అన్ని రకాల పదార్థాలతో తయారు చేయడం ద్వారా దీని రుచి చాలా బాగుంటుంది. మురుండా లడ్డూ అనేది కేవలం స్వీట్ మాత్రమే కాదు.. దీని తయారీ అనేది ఓ కళ అని చెప్పాలి. దీని తయారీ ప్రక్రియలో అడుగడుగునా సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తారు. అందుకే ఇది సంవత్సరంలో 2 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఏడాదికి ఒకసారి చలికాలంలో మాత్రమే మార్కెట్‌లో దొరుకుతుంది. అందుకే ప్రజలు దీన్ని రుచి చూసే ఏ అవకాశాన్ని వదులుకోరు. నారాయణఖేడ్, కంగ్టిలోని మార్కెట్‌లోకి ఈ లడ్డూ వచ్చినప్పుడు దాని డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. దానిని కొనుగోలు చేయడానికి సంతలో ప్రజలు ఎగబడుతారు. మార్కెట్‌లో మురుండా లడ్డూ ధరలు ప్రతిసారి మారుతూ ఉంటాయి.

## విద్యుత్ సరఫరా మరమ్మతుల కారణంగా నిలిపివేత



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 10 /అక్షరం న్యూస్

జహీరాబాద్ లో తేదీ 11.12.2024 బుధవారం రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు 11 కె.వి అల్లిపూర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు ఆదర్శనగర్ కాలనీ దత్తగిరి కాలనీ.అల్లిపూర్ విలేజ్ మొత్తం కాంతారెడ్డి కాలనీ సాయిరాం నగర్ కాలనీ వెంకటేశ్వర కాలనీ లో నాగరాజు. ఎస్.అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ జహీరాబాద్ టౌన్ తెలిపారు

## జిల్లా పశు వైద్యధికారి అకస్మిక తనిఖీ



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరసంగం / డిసెంబర్ 10 /అక్షరం న్యూస్

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అకస్మిక తనిఖీ లో భాగంగా మంగళవారం జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్. వసంత కుమారి ఝరసంగం మండల పశు వైద్యశాల లో అకస్మిక తనిఖీ నిర్వాహించారు. మండల కేంద్రంలో లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలు, పశువుల ఆరోగ్య%శీ%, మందులు, పాడి రైతుల కు అందించే సేవలు, రికార్డు ల నిర్వహణ గురించి మండల పశువైద్య అధికారి డాక్టర్. హర్ష వర్ధన్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.అలాగే భార్డిపూర్ గోశాల లో ఉన్న పశువుల ను పర్యవేక్షించారు .మండల కేంద్రంలో లో అందిస్తున్న సేవలు కు డాక్టర్. హర్ష వర్ధన్ రెడ్డి ,ఓఎస్ శివ కుమార్ అభినందించారు .


## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్

విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఝరాసంగం ఎంఈఓ శ్రీనివాస్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. 15 రోజుల్లో ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తామని స్పష్టం చేశారు. రేపటి నుండి విధులను బహిష్కరిస్తూ,నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్టు మండల ఎంఈఓ కి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు,మరియు ఝరాసంగం మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు చిరంజీవి షఫీద్దీన్, శివ, సంతోష్, లక్ష్మి సాయిలు,సమ్మెనోటీస్ అందజేయడం జరిగింది..

## బైపాస్ రోడ్డుపై నుండి కిందకు పల్టీ కొట్టిన కారు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్

జహీరాబాద్ మండలం రంజోల్ సమీపంలో సోమవారము రాత్రి ముంబాయి హైదరాబాద్ హైవే 65 పై రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ వైపు అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి బైపాస్ బ్రిడ్జ్ పై నుండి కిందికు పడిపోయింది అని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఒకరికి తీర్వా గాయాలు కాగా 108 లో జైరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వారాంతపు సంతను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ కార్మికులు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్యా కార్మికులు మంగళవారం ఉదయం చెత్త చెదరని తొలగించారు. ఝరాసంగం మండల కేంద్రంలో ప్రతి సోమవారము నిర్వహించే వారాంతపు సంత రోడ్డుపై పడిపోయిన కూరగాయలు పండ్లు ప్లాస్టిక్ కవర్లతో చెత్త పెరుకుపోతుంది సంత రోడ్డును సుబ్రం చేసి చెత్తను డంపు యాడుకు మరియు ట్రాక్టర్ లో తరలిస్తామని పారిశుద్ధ్యా కార్మికులు తెలిపారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు..



పెద్దపల్లి / ముత్తారం /,డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : – :ముత్తారం మండల కేంద్రంలో ఎంసిపిఎఫ్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం కల్వరి క్రీస్తు ప్రార్ధన మందిరంలో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో భాగంగా ఎంసీపీఫ్( కమిటీ) సభ్యులు క్రైస్తవ మతస్తులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఎఫ్ కాన్స్టిట్యూషన్ ప్రెసిడెంట్ డేవిడ్ ,సెక్రెటరీ అశోక్ జయరాజ్, కృపాకర్, అధ్యక్షులు ఎలీషా సుదర్శన్ ,జాన్ వెస్లీ, సామ్యూల్ ,క్రైస్తవులు మతస్తులు పాల్గొన్నారు.

## వెంకటాపురం లోని నాయక పోడ్ లందరూ ఆదివాసీలే.

**నాయక పోఢ్ దెబ్బ రాష్ట్ర సభ్యులు బొల్లం సారయ్య.**




ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 10/ అక్షరం న్యూస్:–

వెంకటాపురం మండల పరిధిలో గల నాయక పోడ్ కులస్తులందరూ ఆదివాసీ లేనని ఆదివాసి నాయకపోడు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు బొల్లం సారయ్య నాయక పోడ్ స్పష్టం చేశారు.మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా సారయ్య మాట్లా డుతూ..జిల్లాలోని నూగూరు వెంకటా పురం లో ఏండ్ల తరబడి నాయక పోడ్ తెగకు చెందిన ఆదివాసీలు జీవిస్తున్నారని వారిని ఎస్టీలుగా గుర్తించి గతంలో కుల సర్టిఫికెట్లు అందజేశారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పెసా నిబంధనలకు అనుగు ణంగా వ్యవహరించాలని అన్నారు. కొద్దిమంది అధికా రులు ఐఏఎస్ అధికారులను తప్పుదోవ పట్టించే నివేదికలు అందిస్తున్నార న్నారు.బ్రతుకు తెరువు కోసం మైదాన ప్రాంతం లో నివసించే నాయక పోడ్ కులస్తుల ఆచార సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు.కొత్త కొండాపురం గ్రామంలోని నాయక పోడు కులస్తు లందరికీ గతంలో రెవెన్యూ అధికారులు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేశారని వాటిని యధావిధిగా కొనసాగించాలని కోరారు.కొండాపురంలో వెల సిన నాయక పోడ్ దేవర అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో దళిత సంఘం నాయకుడు నెమలి నర సయ్య,నాయక పోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి గాలి సమ్మయ్య,భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జి పూజారి లక్ష్మణ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ ఇండ్ల సమ్మయ్య,యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి గోనె లక్ష్మణ్,ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామన్న,ఏటూరు నాగారం సబ్ డివిజన్ కార్యదర్శి చిలక రాణి తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారు వారి బృందంతో జహీరాబాద్ పట్టణంలోని టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఈ సందర్భంగా నరేష్ గౌడ్ సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి వారి బృందానికి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ మొహమ్మద్ కుతుబుద్దీన్ తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తల్లి ని కాదని సవితి తల్లి విగ్రహం ని ప్రతిష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలు చేస్తూ

కెసిఆర్ ఆనవాలు లేకుండా చేయాలి అనుకున్నవారు ఆనవాలు లేకుండా తుడిచి పెట్టుకపోయినారు అనిబిఆర్ఎస్ పార్టీ నాయకులు జహీరాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె టీ ఆర్ మరియు మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు , స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహనికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న సచివాలయం లో ప్రతిష్టించిన విగ్రహం తెలంగాణ తల్లీ కాదు సవతి తల్లి అని తెలిపారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలి అనుకున్నవారు లేకుండా పోయినారు అని అన్నారు. జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్పా,ఎస్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు హీరూ రాథోడ్ ,మాజి సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు ,పట్టణ వార్డ్ అధ్యక్షులు,బిఅర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 10 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ ఆటల పోటీలు ఘనంగా జరిగాయి. ఆటల పోటీలు యువకుల్లో శారీరిక పటత్వము తో పాటు మానసిక ఉల్లాసము క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు అన్నారు. ఈయొక్క కార్యక్రమం కి హాజరు అయిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ చొప్పదండి మండలమును రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని కోరారు. చొప్పదండి మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ యువకులు పెడదారి పట్టకుండా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, స్థానిక ఎస్సై అనూష,మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రేపు మహిళకు ఆటలు పోటీలు ఉంటాయని మధ్యాహ్నం 12 గంటలకు కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 10(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడలను హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిని విద్యాలత ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆమె పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, క్రీడల్లో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. అథ్లెటిక్స్, కబడ్డీ ఆటల్లో పోటీలను నిర్వహించారు. క్రీడాకారులతో కలిసి ఆమె కబడ్డీ ఆడారు. ఇందులో ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ సునీత రాణి, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మీడియా పైన దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు నీ వెంటనే అరెస్టు చేయాలి..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత పరికిపల్లి శ్రీనివాస్**



ఖమ్మం/వైరా డిసెంబర్ 10 (అక్షరంన్యూస్) మీడియా పైన దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు నీ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను .78 సం ల సీనియర్ సిటిజెన్ వుగిపోతు మీడియా పైన దాడి చేయడం చాలా బాధాకరం అని విద్య సంస్థలు నడుపుతున్న మోహన్ బాబు ఇలా వీధి రౌడీ ల మీడియా ప్రతినిధుల పైన దాడి చేసిన తీరు సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మోహన్ బాబు వెంటనే అరెస్ట్ చేసి కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మట్టా దయానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి తల్లాడ మండల యూత్ జనరల్ సెక్రెటరీ దుగ్గి దేవర రవీంద్ర...



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నూతనంగా ఎన్నికైన

దుగ్గిదేవర రవీంద్ర సందర్భంగాసత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో కప్పి పుష్పగుచ్చం అందజేసి యూత్ జనరల్ సెక్రెటరీ దుగ్గి దేవర రవీంద్ర ఆయన నుసన్మానించారు. రవీంద్రను ఆయన ఘనంగా సన్మానించారు.

దయానంద్ కి శబరిమలై అయ్యప్ప స్వామి వారి ప్రసాదాలు అందించడం జరిగింది. ఇటీవల కాలంలో వెలువడిన యూత్ కాంగ్రెస్ ఫలితాలలో తల్లాడ మండలం నుంచి జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన దుగ్గిదేవ రవీంద్ర ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి ఖమ్మం నగర బిఆర్ ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన. నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఖమ్మం నగరంలోని

ఎన్ టి ఆర్ సర్కిల్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి ఖమ్మం నగర బిఆర్ ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం కార్యక్రమం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు నిర్వహించారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి కానీ తల్లుల విగ్రహాలు కాదు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశించి తీవ్రంగా మండిపడిన : ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజుఈ సందర్భంగా వార మాట్లాడుతూ ..తెలంగాణ తల్లి అంటే కేవలం విగ్రహం కాదు, తెలంగాణ తల్లి మన ఉద్యమాల కేతనం ,మన స్వాభిమాన సం ⸗ కేతం, తెలంగాణ తల్లి మన అస్తిత్వ ప్రతీక, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అంటే తెలంగాణ స్ఫూర్తిని అవమానించడమే, తెలంగాణ ఆత్మగౌరవంగా నిలిచి స్వరాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లిని గౌరవించుకునేందుకు నేడు ఖమ్మం నియోజకవర్గం తెలంగాణ తల్లి సర్కిల్ నందు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది , కాంగ్రెస్ ప్రభుత్వానికి చెప్పేది ఒక్కటే, ఈ మట్టి నిలుపుకున్న సాంస్కృతిక చిహ్నాలను మార్చే చేష్టలను ఎంత మాత్రం అంగీకరించేది లేదు, రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడి సాధించిన నేల ఇది, సంస్కృతి ఆత్మగౌరవాల కోసం మరోసారి ఉద్యమించేందుకు కూడా సిద్ధం, మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయమని అన్నారు.

తెలంగాణ నా కోటి రథనాల వీణ అని మహాకవి దాశరథి గారు అన్నట్టుగానే నాడు ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో అనేక మంది మేధావులు, తెలంగాణ ఆత్మబంధువుల సమక్షంలో ఉద్యమకాలంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని కేసీఆర్ మీద రాజకీయ కక్షతో తెలంగాణ మీద ఈసమెత్తు కూడా అవగాహన, సోయి లేని వ్యక్తి నేడు కుట్రలు చేయడాన్ని తెలంగాణ సమాజం, ఖమ్మం జిల్లా ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మార్బుల్, బుర్రి వెంకట్, మోతారపు సుధాకర్, పగడాల శ్రీవిద్య, కూరాకుల వలరాజు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ ,బిచ్చల తిరుమలరావు, మేకల సుగుణ రావు, రఘునాధపాలెం మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, మాజీ సర్పంచ్ ప్రదీప్,మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్, అన్నపురెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి రాంబాబు, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, నగర ప్రచార కార్యదర్శి షకీన, ఉబ్బలపల్లి నిరోషా, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సురేష్, చేతి కృష్ణ, భోజడ్ల రామ్మోహన్, షేక్. ఉస్మాన్ మైనారిటీ సెల్ టూ టౌన్ కన్వీనర్ అబ్బాస్,ఎస్సీ సెల్ వన్ టౌన్ కన్వీనర్ నెమలి కిషోర్, పొదిల నాగరాజు, ఉద్యమ కారుడు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్,వీరేందర్ గౌడ్ ,55వ డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, 57వ డివిజన్ సెక్రటరీ సైదా హుస్సేన్ కోటి, గోగుల వీరయ్య, న్యాయవాది మలుసూర్, మున్నా, చంటి, నార్మల వెంకన్న,మాధవి, వెంకట్, వీరేష్ గౌడ్, యాకుబ్ ఖీ,జమీల్, మొగల, రాజు, హరి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేయాలి....

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా, మండల ప్రజా పరిషత్, మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ సహాయ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు నిమిత్తం ఈ పాస్ వెబ్సైట్ %ష్ట్రజూ:7/వశ్రీఖఅస్త్రుఖువజూఖుం.ఎస్త్రస్త్ర.స్త్రశీఙ.ఱఅ% నందు దరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న వారికి న్యూ స్కీం క్రింద బాలురకు సంవత్సరానికి వెయ్యి, బాలికలకు సంవత్సరానికి పదిహేను వందల రూపాయలు, రాజీవ్ విద్య దీవెన క్రింద 9, 10వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సంవత్సరానికి మూడు వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.

ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు మీ సేవ నుండి పొందిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు స్కూల్ బోనఫైడ్, బ్యాంక్ అకౌంట్ పత్రాలు ఆన్ లైన్ దరఖాస్తుకు జత చేసి సంబంధిత పాఠశాల ద్వారా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ఇతర వివరాలకు ఖమ్మం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9848674535, మధిర, సత్తుపల్లి డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9440581134, 9951232149, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సెల్ నెంబర్ 6302309725 నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 12న ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమీషన్ బహిరంగ విచారణ .....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖమ్మంలో నిర్వహించు బహిరంగ విచారణలో

ఎస్సీ కుల సంఘ ప్రతినిధులు పాల్గొని వినతులు సమర్పించాలి..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ ఈనెల 12న (గురువారం) ఖమ్మం జిల్లాకు విచ్చేసి షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 12న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విచారణ కమీషన్

డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)లోని షెడ్యూల్డ్ కులాల సంఘ



నాయకులు అధిక సంఖ్యలో హాజరై వారి వినతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏదవర్షిప్ సెంటర్ లో సేవకుల సదస్సు




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:ఏద మినిస్ట్రీస్ ద్వారా డి సెంబర్ నెల 20వ తేది నిర్వహించే క్రిస్మస్ ప్రత్యేక ఆత్మీయ ఆశీర్వాద కూడిక నిమిత్త మై మంగళవారం దైవ సేవకులైనటువంటి బ్రదర్ శ్రీనివాసాచారి సిస్టర్.హెప్సిబాచారిల ఆధ్వర్యంలో ఏదవర్షిప్ సెంటర్ ఎల్లారెడ్డిలో సేవకులసదస్సునిర్వహించారు ఈ కార్యక్ర మానికి యుపిఎఫ్ జిల్లా అధ్యక్షుడుబ్రదర్ మాణిక్యం జనరల్ సెక్రెటరీ బ్రదర్ శ్రీనివా సాచారి జిల్లా మాజీ అధ్యక్షుడు రెవప్రకాష్ రెడ్డి ఎల్లారెడ్డి సిఎస్ఐ పాస్టర్ రెవఆర్ ప్రభా కర్ రుద్రారం పాస్టర్ బ్రదర్ మాణిక్యం పాస్ట ర్ వైస్వామి బెరాకామినిస్ట్రీస్ కామారెడ్డి అ న్నారం పాస్టర్ డేవిడ్ ఎల్లారెడ్డి పాస్టర్స్ అ సోసియేషన్ ప్రెసిడెంట్ బ్రదర్ జోసఫ్ జన రల్ సెక్రెటరీ బ్రదర్ విజయ్ సీనియర్ పా స్టర్ బ్రదర్ భాస్కర్ ఎల్లారెడ్డి నియోజక వ ర్గానికి చెందినఅన్ని మండలాల ప్రజలు త రలివచ్చారు అబడ్మెంట్ లైఫ్ చర్చ్ వ్యవ స్థాపకులు డాక్టర్ సిన్హా దేవుని వాక్యం అం దించారు సేవకులందరికీ ఏద మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు వస్త్రాలను అందజేసి భో జన సదుపాయాలను కల్పించారు

## రైల్వే అండర్ బ్రిడ్జి ద్వారా దారి ఏర్పాటు చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 10: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వెనుక గల కాలనీ వాసులకు పశు వైద్యశాలవెనుక నుండి రైల్వే అండర్ బ్రిడ్జి ద్వారా దారి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీ వాసులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి కవితకు వినతి పత్రం అందజేశారు. అండర్ బ్రిడ్జి ద్వారా దారి ఏర్పాటు చేయాలని సికిందరాబాద్ రైల్వే డిఆర్ఎంకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా వినతి పత్రం సమర్పించి దారి ఏర్పాటుకు మార్గం సుగమం చేయాలని వినతి పత్రంలో కాలనీ వాసులు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల సహకారంతో దారి ఏర్పాటుకు అంకిత భావంతో కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి కాలనీ వాసులకు తెలిపారు.

## పేద ప్రజల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి



**చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రారంభమైన ధర్మసమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు.**

కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 10 (అక్షరం న్యూస్)

విద్య వైద్య ఉపాధి ఇల్లు భూమి డిమాండ్ల సాధనకై ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబిసి పేద ప్రజలందరికీ విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి డిమాండ్ల సాధనకై గత నెల నవంబర్ 20 తారీకు నాడు చిగురుమామిడి తహసిల్దార్ కి వినతిపత్రం అందించామని అన్నారు. రోజులు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు. స్పందన రాని కారణంగా నిరాహార దీక్షలు చేపట్టినట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో అత్యధిక సౌకర్యాలతో స్కూలు కాలేజీ, ఆస్పత్రి నిర్మించాలి. యువతకు ఉపాధి కల్పించాలి. అర్హులైన వారందరికీ నీటి వస్తున్న ఎకరం భూమి ఇవ్వాలి. 200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించాలి. ఈ ఐదు డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించేంతవరకు ప్రజల్ని చేస్తూ పోరాటం చేస్తామని తెలిపారు. రిలే నిరాహార దీక్షలకు నాయి బ్రాహ్మణ సంఘం మండల కోశాధికారి నీలికొండ బిక్షపతి, పలువురు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్, చిగురుమామిడి మండలం నాయకులు జిల్లాల నవీన్, జిల్లాల సురేష్, ఏనగందుల అనిల్ కుమార్, మాతంగి అనిల్ , మేకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

